ప్రజాశక్తి
శనివారం 24 ఆగస్టు 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

- మంత్రి కొల్లు రవీంద్ర
- కృష్ణాజిల్లాకు

రూ.160 కోట్లు మంజూరు



సభలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : రాష్ట్రంలోని 13,326 గ్రామపంచాయతీలను రూ.4,500 కోట్లతో స్వర్ణ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కృష్ణాజిల్లాకు రూ.160 కోట్ల ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మచిలీపట్నం మండలంలోని భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం గ్రామాల్లో శుక్రవారం జరిగిన ఉపాధి హామీ గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పూర్వపు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి, స్వాతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి మెట్లని మహాత్మా గాంధీ అన్నారన్నారు. వీటిలో మచిలీపట్నం నియోజకవర్గంలో రూ.30 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. 2014-19 లో గ్రామాల్లో పెద్ద ఎత్తున సిమెంటు రహదారులు, ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. భోగిరెడ్డిపల్లి గ్రామంలో రూ.26 లక్షలతో 719 మీటర్ల మురుగునీటి కాలువను నిర్మిస్తామన్నారు. బందరు మండలంలో ఇంటింటికి కుళాయిలను ఏర్పాటు చేయడం కోసం జల జీవన్ మిషన్ కింద రూ.220 కోట్లను కేంద్రం కేటాయించిందన్నారు. గ్రామంలో మంచినీటి ఎద్దడి లేకుండా 100 నుంచి 150 ఎకరాల అనువైన స్థలాన్ని గుర్తించి చెరువును ఏర్పాటు చేయించేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలోని భోగిరెడ్డిపల్లి, గౌడపాలెం, రామకంఠం గ్రామాల్లో రూ.7.10 కోట్లతో మంచినీటి పైపులైను వేసి ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఆనంద్ కుమార్, డిపిఓ నాగేశ్వర్ నాయక్, భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం గ్రామ సర్పంచులు గరికపాటి శ్రీరాములు, గోపాల్ రావు , ప్రముఖ నాయకులు బండి రామకష్ణ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై ఏకరవు

- ఉపాధి హామీలో అవకతవకలపై నిలదీతలు
- గ్రామసభల్లో అధికారులకు చుక్కెదురు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామసభల్లో అధికారులకు పలుచోట్ల చుక్కెదురైంది. కృష్ణాజిల్లా పెడన మండలం నడుపూరు గ్రామ సభలో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో అవకతవకలు జరుగుతున్నాయని, పంట బోదేలు, కాలువలు తవ్వకాల్లో లోతు ఉండడం లేదని కేవలం పిచ్చిమొక్కలు తొలగిస్తేనే పని దినాలుగా గుర్తిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మండల కేంద్రమైన మోపిదేవి గ్రామంలో వీధి దీపాలు పోయి నెలలు గడుస్తున్నాయని, వీధి దీపాలు వేసేది ఎవరో చెప్పాలంటూ తూర్పు దళితవాడ ప్రజలు గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేశారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

ఉపాధి పనులకు రూ.80 కోట్లు మంజూరు

కలెక్టర్ డాక్టర్ జి.సృజన

చిల్లకల్లులో జరిగిన గ్రామ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు (ఎన్ఆర్ఈజిఎస్) కింద జిల్లాకు రూ.80 కోట్లు మంజూరైనట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన వెల్లడించారు. శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం మండలాల్లో జరిగిన గ్రామ సభల్లో ఆమె పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివద్ధి లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామసభలు నిర్వహిస్తోందన్నారు. విస్తత ప్రజా భాగస్వామ్యంతోనే గ్రామ అభివద్ధి ప్రణాళికల రూపకల్పన జరుగుతుందన్నారు. గ్రామ సభకు ముందు గ్రామ సచివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామ అభివద్ధి ప్రణాళిక (వీడీపీ) తో పాటు 2024-25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు గుర్తించిన పనుల ఆమోదానికి సభలో చర్చ జరిగింది. ఇంతవరకు చేపట్టిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులను కూడా అధికారులు (మిగతా 2లో)

289 గ్రామ సభల్లో రూ.120.94 కోట్ల పనులకు ఆమోదం

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో శుక్రవారం 289 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. 80 వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. ఈ సభల్లో రూ.120.94 కోట్ల విలువైన పనులకు ఆమోదం తెలిపారు. గ్రామసభల్లో ఆమోదం పొందిన పనులు, వాటి విలువ ఇలా ఉంది. సిపి రోడ్లు, డ్రైన్లుకు రూ.80 కోట్లు, పశువుల షెడ్లకు రూ.16.80 కోట్లు., సెరీ షెడు రూ.13 లక్షలు, ఉద్యాన పంటలకు 41 లక్షలు, ప్లాంటేషన్‌కు 55 లక్షలు, ఫాం పాండ్‌కు రూ.7.30 కోట్లు , మినీ అమత్ సరోవర్లకు రూ.1.32 కోట్లు, వాన నీటి సంరక్షణకు రూ.20 లక్షలు, సామాజిక ఇంకుడు గుంతలకు రూ.20 లక్షలు, వ్యక్తిగత ఇంకుడు గుంతలకు రూ.4.68 కోట్లు, ఇతర పనులకు రూ.9 కోట్లు, కందకాలకు రూ.35 లక్షలు, మొత్తం రూ.120.94 కోట్లు గ్రామ సభల ద్వారా ఆమోదం పొందినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.

విజయవాడలోని విద్యుత్ సౌథ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు

విజయవాడ చేరిన స్మార్ట్ మీటర్లు : సిపిఎం నిరసన

ఎసైన్షియా ఫార్మా యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేయాలి

ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్

వార్త 2లో

గిరిజనుల మృత్యుఘోష

పెరిగిపోతున్న కిడ్నీవ్యాధి బాధితులు

సిపిఎం ఆధ్వఆర్యన ఎ.కొండూరులో ధర్నా నిర్వహిస్తున్న కిడ్నీవ్యాధి బాధితులు (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - ఎ.కొండూరు, విజయవాడ : పూర్వం ఎప్పుడో వైద్య సదుపాయాలు పెద్దగా అందుబాటు లేని రోజుల్లో గ్రామాల్లో కలరా, గత్తర వచ్చి గ్రామాల్లో ప్రజలు పెద్దఎత్తున మత్యువాత పడుతుండేవారని ఇప్పటికీ పెద్దతరం వారు చెబుతుంటే వింటూ ఉంటాము. కానీ ప్రస్తుతం అన్ని రోగాలకు వైద్య సదుపాయలు, సేవలు అందుబాటులోకి వచ్చినా పాలకుల నిర్లక్ష్యం కారణంగా పలానా వ్యాధి అని తెలిసి కూడా ప్రజలు మృత్యువాత పడుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, మైలవరం, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లో మూత్ర పిండాలకు సంబంధించిన వ్యాధులు విస్తరిస్తున్నాయి. వందలాది మంది కిడ్నీవ్యాధుల బారిన పడుతున్నారు. అందులో దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల (సికెడి)తో ఇబ్బందులు పడుతున్న వారి సంఖ్య కూడా ఎక్కువుగానే ఉంటోంది. ముఖ్యంగా అత్యధికంగా ఏకొండూరు మండలంలో కిడ్నీ బాధితుల సంఖ్య ఎక్కువుగా ఉంటోంది. బాధితుల్లో ఎక్కువ మంది గిరిజనులే కావడం గమనార్హం. దీంతో ఆ మండలం మరో ఉద్దానంలా మారింది. ఈ మండలంలో ముఖ్యంగా ఒక తరానికి సంబంధించిన గిరిజనులు మొత్తం మత్యువాత పడుతుండగా, రెండోతరం వారికి కిడ్నీ వ్యాధులు సోకి మంచాలు పట్టి మరణిస్తున్నా పాలకులకు మాత్రం గిరిజనుల మత్యు ఘోష వినిపించడం లేదని చెప్పొచ్చు. మండలంలోని ధిప్లనగర్ తండా, చైతన్య నగర్ తండా, మాన్సింగ్ తండా, రేపూడి తండా, గొల్లమందల తండా, లక్ష్మీపురం, చీమలపాడు దళితవాడ పెద్ద తండాల్లో ఎక్కడో ఒకచోట ఇప్పటికీ కిడ్నీ వ్యాధులతో మత్యు ఘోష వినిపిస్తున్నానే ఉంది. వయస్సుతో నిమిత్తం లేకుండా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి కిడ్నీ వ్యాధులు ఉండడం సర్వసాధారణంగా మారింది. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజా ప్రతినిధులు తాము అధికారంలోకి వస్తే కిడ్నీ వ్యాధుల సమస్యలకు పూర్తి పరిష్కారం చూపుతామని వాగ్దానాలు చేయడమే తప్ప ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పట్టించుకోవడంలేదు. ధిప్లనగర్ తండాలో గతంలో తల్లితండ్రులను కోల్పోయి పిల్లలు అనాథలైన

నేడు తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

కిడ్నీ వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని, భవిష్యత్తు తరాలను కాపాడాలని కోరుతూ శనివారం ఉదయం 10.30 గంటలకు ఎ.కొండూరు తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి కష్ణ, స్థానిక నాయకులతోపాటు కిడ్నీవ్యాధిగ్రస్తులు పాల్గొంటారు.

(మిగతా 2లో)

బదిలీల్లో ఉద్యోగుల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని సవరించిన నేపథ్యంలో బదిలీల్లో ఉద్యోగుల అభ్యర్థనను పరిగణంలోకి తీసుకోవాలని, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల అభ్యర్థనకు ప్రాధాన్యత ఇవ్వాలని రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజుబాబు... సంయుక్త రవాణా కమిషనర్ ఎన్ శివరామ ప్రసాద్‌ను కోరారు. నగరంలోని రవాణాశాఖ కార్యాలయంలో రాజుబాబుతోపటు కార్యదర్శి కెవివి నాగమురళి శుక్రవారం ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.

రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు కృషి చేశా

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ మూరుమూడి విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి-విజయవాడ : మూడేళ్ల పదవీ కాలంలో షెడ్యూల్డ్ కులాల ప్రజలకు అండగా నిలవడం సంతప్తినిచ్చిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మూరుమూడి విక్టర్ ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ అంతస్తులోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

ఎసైన్షియా ఫార్మా యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేయాలి

ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్

ప్రజాశక్తి-విజయవాడ : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం పారిశ్రామికవాడలోని ఎసైన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత యాజమాన్యాదేనని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై హత్యా నేరం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ఫార్మా కంపెనీలో మరణించిన కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం విజయవాడ లెనిన్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఎసైన్షియా ఫార్మాకంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్మికుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, కార్మికులకు రక్షణ కల్పించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానుద్దేశించి అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వాలు, అధికారులు హడావుడి చేస్తూ, నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారే తప్పా, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల భద్రత గురించి ఏమీ పట్టించుకోకుండా లాభాలే పరమావధిగా కంపెనీలను నడుపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, వివిధ సంఘాల నేతలు యం.శ్రీనివాస్, కె.దుర్గారావు, జి. వెంకట్రావు,ఇ.వి నారాయణ, ఎం.సీతారాములు, సిహెచ్ దేవదాసు, వై.సుబ్బారావు,జి వెంకటేశ్వరరావు, య్ ం ం . బా బ ం రా వు బి.గోవిందు, సత్యనారాయణ, వీరయ్య. ఎం.వి.రమణ, భూలోకం, టి.చంద్రశేఖర్, శంకరయ్య, బి.లక్ష్మణరావు

NAME CHANGE

I, Smt. Tatipudi Annapunamma @ Rama lakshmi, W/o. T. Adi narayana, Aged about 66 years, R/o. D.NO.77-28-20 Santhinagar Payakapuram Vijayawada-15, do hereby solemnly affirm state as under, my name is before marriage Setikam Ramalakshmi D/Ch. Sannayamma (late) and Setikam Satyanarayan (late), After my marriage my name is Tatipudi Annapurnamma @ Ramalakshmi, W/o. T. Adinarayana. So, I request you to please consider both names are same.
Solemnly affirmed and signed before me on this 22 th day August 2024 at Vijayawada - **Deponent**

ANU HOSPITALS
MEDICAL & HEALTH
AP State Government.
Medical Reimbursement
Facility Available at
ANU HOSPITALS
Kovelamudi Vari St.,
Suryaraopet, Vijayawada.
Cell: **96038 61122, 96038 71122**

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కొత్తగూడెం బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ముత్తి పవిత్ర,** భర్త : జంగం సుమన్, వయస్సు : 43 సం॥, నివాసం : ఇ.నెం. 3-2-45/బి, అప్పి షోరూం, విద్యానగర్, చుంచుపల్లి మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి : ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట సబ్ ॥డి॥ జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రార్ వారి ఇలాకా జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట మున్సిపాలిటి లిమిట్సులో వుండబడిన జగ్గయ్యపేట పట్టణములోని (బలుసుపాడు వెళ్ళె రోడ్డులో) ఆర్.ఎస్.నెం. 242/1, య.18.29 సెంట్లు మింజుమలె య.8.11 సెంట్లు భూమిని డిటిసిపి వారి TLP No.117/2017/R ప్లాట్లు వారీగా విభజించగా నాకు హక్కు గల ప్లాటు నెం.1 నుండి12, ప్లాటు నెం.13 నుండి 22, ప్లాటు నెం.28 నుండి 37, ప్లాటు నెం.23 నుండి 27, ప్లాటు నెం.38నుండి 47, ప్లాటు నెం.57 నుండి 66, ప్లాటు నెం. 48 నుండి 56, ప్లాటు నెం. 67నుండి 76, ప్లాటు నుండి 90 నుండి 99, ప్లాటు నెం.77 నుండి 89 ర్లు, దాలా విస్తీర్ణము :22206.38 లలో నుండి మీకు నేను విక్రయించిన ప్లాటు నెం.52 రు, డాక్యుమెంట్ నెం. 8559/2022 దాఖలా విస్తీర్ణము : 386.28 లు ఖాళీ నివేశన స్థలం. ఇందులో ఏ విధమైన కట్టడములు లేవు. డోరు నెం. 13-271/3 సమీపములో గల స్తిరాస్థినకు హద్దులు : **తూర్పు** :అ.68.3లు ఈ నెంబరులో నాచే రాకపోకల నిమిత్తం వదలబడిన అ.40 లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణము** : అ 65 లు మాస్టర్ ప్లాను ప్రకారం అ.100 లు వెడల్పు గల రోడ్డు. **పడమర** : అ.43లు ప్లాటు నెం.51 రు దాఖలా స్థలం, **ఉత్తరం** : అ.60లు ప్లాటు నెం.53రు దాఖలు స్థలం.

పలివెల గణేష్‌బాబు,అడ్వకేట్, కొత్తగూడెం

ప్రకటన

నా క్లయింటు అయిన శ్రీ మండవ సంతోష్ కృష్ణ, S/o.నాగలింగేశ్వరరావు, హైదరాబాద్ వాస్తవ్యులు యిచ్చిన సంజాయిషీ మేరకు కృష్ణా జిల్లా, కానుమోలు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా బాపులపాడు మండలం కానుమోలు గ్రామ కాపురస్తులు చామర్తి వెంకట నాగలక్ష్మీ శాంతిదేవి, W/o.వెంకటేశ్వరరావు గారి దాఖలా స్థిరాస్తి అమ్మదలచినారు. నా క్లయింటు శ్రీ మండవ సంతోష్ కృష్ణ గారు కొనుగోలు చేయుచున్నారు. ఆస్తి దాఖలా షెడ్యూలు క్రింద తెలుపుచున్నాము.
ఉత్తరం : చామర్తి వెంకటేశ్వరరావు గారి భూమి.,
దక్షిణం : మండవ నాగలింగేశ్వరరావు వగైరాల భూమి.,
తూర్పు : పంట బోది., పడమర: రోడ్డులోని కాలువ
R.S.No.535-1 ; య.0.74 సెంట్లు
R.S.No.536-1B ; య.1.52 సెంట్లు
య.2.26 సెంట్లు
మొత్తం వెరశి ఏకప్రతి య.2.26 సెంట్లు దాఖలా ఎట్టి అభ్యంతరములు ఉన్న 10 రోజులలోపు తెలియపరచగలరు. లేనిచో నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు కొనుగోలు చేయుదురు. తదుపరి వచ్చు క్లయిములకు నా క్లయింటు ఎట్టి బాధ్యులు కారు.
వెలగపూడి వెంకటేశ్వరరావు
ఏలూరు అడ్వకేటు, ఏలూరు.
తేది.23.08.2024 సెల్: 9849669124

PASSPORT MISSING

నేను శనివారపు వంశీకృష్ణరెడ్డి, s/o శనివారపు నారాయణ రెడ్డి R/o D. NO:41-30/3-23 MUNI APPALNAIDU, RANIGARITHOTA, NTR DISTRICT, AP. నేను జులై 3వ తేదీ రాణిగారి తోట, మా ఇంటి నుండి బైక్ పై లెనిన్ సెంటర్ వెళ్తుంటే మార్గ మధ్యంలో **M2930483** నెం గల నా ఇండియన్ పాసు పోర్టు పోగొట్టుకున్నాను. ఎవరికైనా నా పాసుపోర్టు దొరికిన యెడల ఎగువ చిరునామాకు సంప్రదించ గలరు. **Ph: 9063998035**

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

నా క్లయింట్ అయిన శ్రీ గడ్డం శ్రీనివాస్ గారి ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. డాక్యుమెంట్ నెం. 6853/1985గా ఉన్న డాక్యుమెంట్‌ని ఫోటోస్టాట్ తీయించు నిమిత్తం నెహ్రూచౌక్‌లో గల షాపుకు వెళ్లు మార్గమధ్యంలో డాక్యుమెంట్లు గల బ్యాగ్ పోయినది. ఎవరికైనా దొరికినచో సమీపంలో గల పోలీస్‌స్టేషన్‌లో గానీ, నా మొబైల్‌కి తెలియజేయవలసినదిగా కోరు తున్నాను.
ఇట్లు
శ్రీనివాసరావు కోట,
అడ్వకేట్. గుడివాడ.
సెల్ నెం : **9989751777, 9885762693**

మొదటిపేజీ తరువాయి

గిరిజనుల మృత్యుఘోష

సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గిరిజన తండాల్లో భర్త చనిపోయిన భార్యలు, తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలు ఎక్కువగా కనిపిస్తుంటారు. కిడ్నీ వ్యాధులతో ప్రజలు మరణిస్తున్న విషయాన్ని పదేళ్ల క్రితం ప్రజాశక్తి వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఎం, వివిధ ప్రజా సంఘాలు అప్పటి నుండి పోరాడుతూనే ఉన్నాయి. కానీ ప్రభుత్వాలపరంగా ఇప్పటివరకు బాధితులకు జరిగిన న్యాయం శూన్యమేనని చెప్పవచ్చు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కిడ్నీ వ్యాధితో మరణించిన వారి మృతదేహాల వద్దే రోజుల తరబడి ఆందోళనలు, ధర్నాలు నిర్వహించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎట్టకేలకు పాలకులు తిరువూరు, ఎ.కొండూరు ప్రభుత్వాస్పత్రుల్లో డయాలసిస్ కేంద్రాలను మాత్రం ఏర్పాటు చేశారు. డయాలసిస్ చేయించుకుంటున్న వారికి రూ.10 వేల చొప్పున పెన్షన్ అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ప్రజల రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించింది తప్ప ఇప్పటికీ రిపోర్టులను బయటపెట్టడంలేదు. తాగునీరు కలుషితం కారణంగానే కిడ్నీ వ్యాధి ప్రబలుతోందని, తాగునీటిలో ఫ్లోరైడ్ సిలికా ఎక్కువ శాతం ఉందని సిపిఎం నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ నేపథ్యంలో అప్పట్లోనే ఎ.కొండూరు ప్రాంతానికి కష్ణా జలాలను సరఫరా చేయాలని సిపిఎం ఆందోళనలను ఉధృతం చేసింది. దీంతో ప్రభుత్వం ట్యాంకర్లతో నామమాత్రంగా కృష్ణా నీటిని సరఫరా చేస్తోంది. ఇప్పటికీ పూర్తిస్థాయిలో కిడ్నీ రోగులకు కష్ణా జలాలు సరఫరా కావడం లేదు.

టిడిపి ప్రభుత్వ హయాంలో వైద్య నిపుణుల కమిటీ పర్యటన

2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వ హయాంలో వైద్య నిపుణులు ఈ ప్రాంతంలోని నీరు, మట్టి, పశువుల పేడను పరీక్షల నిమిత్తం తీసుకువెళ్లారు. పరీక్షల అనంతరం విషయాన్ని పూర్తిస్థాయిలో పెట్టలేదు. అయితే ఈప్రాంతంలో పండించే కూరగాయలను కూడా తినకూడదన్న విషయాన్ని ఓ వైద్యాధికారి చెప్పినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. అలాగే సిపిఎం చేసిన రాజీలేని ఉద్యమాల కారణంగా జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు సైతం ఈ ప్రాంతంలో పర్యటించి ఇక్కడ ఉన్న కిడ్నీ సమస్యను కేంద్ర ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్లనా ఇప్పటివరకు ఈ సమస్యకు పరిష్కారం దొరకలేదు.

వైసిపి ప్రభుత్వ హయాంలో సురక్షలో 414 మంది బాధితులుగా గుర్తింపు

వైసిపి ప్రభుత్వ చేపట్టిన జగనన్న సురక్ష కింద ఎ.కొండూరు మండల పరిధిలో 13,500 మందికి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. వీరిలో 414 మంది క్రానిక్ కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నట్లు నిర్ధారించారు. బాధితులంతా ఏకొండూరు మండలంలోని 15 గిరిజన తండాలకు చెందిన వారు కావడం గమనార్హం. ఈ మండలంలో దాదాపు 15 వరకు గ్రామాలున్నాయి. మండలం మొత్తం జనాభా 52,298 మంది. వీరిలో గిరిజన జనాభా అధికంగా ఉన్నారు. మండలంలోని 15 గిరిజన తండాల్లో 14,440 మంది జనాభా ఉన్నారు. అప్పట్లో బాధితులుగా గుర్తించిన 414 మందిలో సీరమ్ క్రియాటిన్ స్థాయిలు ప్రమాదకరంగా ఉన్నాయి. దాదాపు 226 మంది బాధితుల్లో 1.5 నుంచి 2.0 వరకు సీరమ్ క్రియాటిన్ స్థాయిలు ఉన్నాయి. 125 మందిలో సీరమ్ క్రియాటిన్ 2.1 నుంచి 3.0 మధ్యలోను, 45 మందిలో 3.1 నుంచి 5.0 వరకు ఉన్నాయి. వీరు కాకుండా మరో 18 మందిలో 5.1కి మించి సీరమ్ క్రియాటిన్ స్థాయిలు ఉన్నాయి. మరోవైపు 414 మంది రోగుల్లో 186 మంది వైద్య చికిత్సలు తీసుకుంటున్నారు. 24 మంది పేషెంట్లలో రోగం ముదరడంతో డయాలిసిస్ దశలో ఉన్నారు. బాధితులు జిల్లాలోని వివిధ ఆస్పత్రుల్లో డయాలిసిస్ చేస్తున్నారు. వీరిలో 11 మంది ఏ.కొండూరులో ఏర్పాటు చేసిన డయాలిసిస్ సెంటర్లో, మరో ఆరుగురు విజయవాడ ప్రభుత్వాస్పత్రుల్లో, తిరువూరు ఆస్పత్రిలో ఒకరు డయాలిసిస్ చేయించుకుంటున్నట్లు అప్పట్లో గుర్తించారు. ఇప్పుడు కిడ్నీ వ్యాధిగ్రస్తులు మరింతగా పెరిగిపోయారు. ఇదిలా ఉంటే దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి బాధితులు ఇతర అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. దాదాపు 18 మంది రోగులు హైపర్ టెన్షన్ (హెచ్‌టిఎన్)తోను, 104 మంది షుగర్ (డిఎం) సమస్యతోను, మరో 55 మంది పేషెంట్లు రెండు సమస్యలతోనూ బాధపడుతున్నట్లు అప్పట్లోనే గుర్తించారు.

పదేళ్లలో 300 మంది మృతి : సిపిఎం

ఎ.కొండూరు ప్రాంతంలో గత పదేళ్ల కాలంలో 300 మంది కిడ్నీ వ్యాధితో చనిపోయారని, జిల్లా వ్యాప్తంగా మరో 500 మంది వరకు కిడ్నీ వ్యాధితో మృత్యువాత పడ్డారని సిపిఎం నేతలు తెలిపారు. కిడ్నీ వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్న వారు మరో 2 వేల మందికి పైగా ఉండగా, తిరువూరు నియోజకవర్గం ఏ కొండూరు, గంపలగూడెం మండలాల్లోనే వెయ్యి మంది వరకు ఉన్నారని, ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఎ.కొండూరు మండలంలో 63 మంది మృత్యువాత పడ్డారని తెలిపారు.

ఉపాధి పనులకు రూ.80 కోట్లు మంజూరు

గ్రామ ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ పథకం వేతనదారుల హక్కులను తెలిపారు. జాబ్ కార్డు పొందే హక్కుతోపాటు పనికోరిన 15 రోజుల్లో పని పొందే హక్కు, ప్రణాళిక రూపొందించి, పనుల జాబితా తయారు చేసే హక్కు, చేసిన పని కొలతల ఆధారంగా వేతనాల చెల్లింపు తదితరాలను క్షుణ్ణంగా వివరించారు. ఏయే రకాల పనులు చేపట్టవచ్చునే దాన్నీ వివరించారు. ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామాల్లో అభివద్ధి పనులు చేపడతామన్నారు. చిల్లకల్లు గ్రామసభలో రూ.70 లక్షల విలువైన మెటీరియల్ పనులు, రూ.26.15 లక్షల విలువైన లేబర్ కాంపొనెంట్ పనులకు గ్రామసభ ఆమోదం తెలిపింది. ఈ గ్రామసభలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత, డీపీవో ఎన్‌వీ శివప్రసాద్ యాదవ్, ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, ప్రత్యేక అధికారి జి.మహేశ్వరరావు, తాసిల్దార్ నాగరాజు, మండల అభివద్ధి అధికారి ఎం రమేష్ బాబు, ఏపిఓ సంతోష్ పాల్గొన్నారు.

అలాగే ఇబ్రహీంపట్నం మండలం జూపూడిలో జరిగిన గ్రామ సభలో కలెక్టర్ జి.సృజన, మైలవరం శాసనసభ్యులు కష్ణప్రసాద్ పాల్గొన్నారు. జూపూడి, కేతన కొండ గ్రామాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గుర్తింపు గ్రామ సభను శుక్రవారం నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జూపూడి గ్రామ సమగ్రాభివద్ధికి దాదాపు రూ2.5 కోట్లకు పైగా నిధులు అవసరం అన్నారు. ఈ ఏడాది తొలి విడతగా రూ.55 లక్షలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామ సభల్లో డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ నుంచి వెలువడుతున్న కాలుష్యంతో జూపూడితో పాటు విద్యుత్ కేంద్రంచుట్టుపక్కల ఉన్న కొన్ని గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు పేర్కొన్నారు. ఈ థర్మల్ పవర్ స్టేషన్ నుంచి సి.ఎస్.ఆర్ నిధులు దాదాపు రూ.20 కోట్లు మంజూరు చేయాల్సి ఉందన్నారు. వీటిని విడుదల చేసేందుకు తాను గత ప్రభుత్వంలో ఉండగానే ఎన్నో ప్రయత్నాలు చేశానన్నారు. కొండపల్లి బొమ్మలను ప్రోత్సహించాలని కోరారు. కొండపల్లి మున్సిపాలిటీకి త్వరలోనే జలజీవన్ మిషన్ కింద ఇంటింటికీ నీటికుళాయి పథకం పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంఎల్‌ఎ కోరారు.

CPC U/OR XX11, RULE 4 నోటీసులు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA 34/2024
in
O.S 150/2019
Between:-
మైలా జగదీశ్వరి ... పిటీషనరు
V/s
మైలా శిరీషా వగైరాలు .... రెస్పాండెంట్స్
To,
బోడా నీలిమ W/o మహేష్
R/o వణుకూరు (V) పెనమలూరు (MD)
కృష్ణాజిల్లా (పెనమలూరు DMC)
పై నెంబరు దావా లోని I. A 34/2024 లో శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము నోటీసులు మీకు ఎన్నిసార్లు పంపిననూ జారీ కానందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ దినపత్రిక నోటీసులు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది: 02-09-2024వ తేది ఉదయం : గం 10.30 ని.లకు పై కోర్టులో నీవు స్వయంగా లేదా అడ్వొకేటు ద్వారా గానీ హజరు అయి నీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలియ జేసుకొనవలసినది. లేని యెడల నీపరోక్షమందు విచారించి తీర్మానించబడను.
// కోర్టు వారి ఉత్తర్యులతో //
వాయిదా-02-09-2024 **ఇట్లు**
కొల్లానరేంద్ర కుమార్
పిటిషనర్ తరపు న్యాయవాది
పర్చూరు
సెల్ : 94406 38201

పదవ తరగతి మార్కుల లిస్ట్ పోయినది

కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామానికి చెందిన షేక్ సిద్ధిక్ పాషా (తండ్రి) బడే హజరత్ కు చెందిన పదవ తరగతి మార్కుల లిస్ట్ పోయినది. 2005 వ సంవత్సరంలో సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డ్ నుండి 0335582 తో మార్కుల లిస్ట్ జారీ చేయబడినది. ది10.08.2024 వ తేదీన పెండ్యాల గ్రామం నుండి కంచికచర్ల కు బైక్ పై వస్తుండగా బైక్ ట్యాంక్ కవర్ లో ఉంచిన పదవ తరగతి మార్కుల లిస్ట్ మార్గమధ్యలో జారి పోయినది. పై పేరుతో గల పదవ తరగతి మార్కుల లిస్ట్ దొరికిన వారు 9966117891 నెంబర్ కు సమాచారం అందించగలరు.

ప్రకటన

కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం పెద తుమ్మిడి శివారు బల్ల గూడెం గ్రామ క్రాపరస్తులు పాము నాంచారయ్య గారి కుమారుడు గాంధీ వ్రాయించి ఇచ్చిన అర్జీ వినపము అయ్యా బంటిమిల్లి మండలం పెద్ద తమ్ముడు గ్రామ ఆర్‌ఎస్ నెంబర్ 838-2 రులో య2-40 సెంట్లు శేరి పల్లం భూమిని నా పేరు నా దస్తావేజు నెంబరు 27 59/2020రు దఖల దస్తావేజుగా బంటిమిల్లి సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ అయినది నా పేరున రిజిస్టర్ కాబడిన దస్తావేజుకు పాము గాంధీ పేరును గల లింకు దస్తావేజు నెంబరు 1537/2001రుఏ బండ్ల గూడెం నుండి పెద్ద తమ్ముడు వస్తుండగా దారిలో పడిపోయినది ఎంత వెతికినానో దొరకలేదు కావున నాయందు దయవుంచి దస్తావేది నెంబరు 1537/2001రు దస్తావేజు వెతికించి ఇప్పించవలసిందిగాకోరుచున్నాము.
పైన తేల్చిన విషయములు యదార్ధములపై ఏ ఒక్క విషయంలోనైనా అసత్యమని రుజువైన యెడల మాపై ప్రభుత్వం వారు తీసుకునే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు నేను బాధ్యత వహించగలనని ఇందు మూలముగా ప్రమాణం చేసి తెలియజేయుచున్నాను
నా యొక్క అడ్రస్
పాము గాంధీ S/o నాంచారయ్య పెద్ద తుమ్మిడి శివారు బల్ల గూడెం, బంటుమిల్లి మండలం, కృష్ణాజిల్లా. సెల్ నెంబర్ 91771 42104

పోటీలను ప్రారంభిస్తున్న ఎంఇఒ శివశంకరరావు

అవనిగడ్డ సబ్‌జోన్ ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఈ నెల 29వ తేదీ జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని అవనిగడ్డ సబ్ జోన్ స్థాయి ఆటల పోటీలు శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంభించారు. ఏడు మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. శుక్రవారం బాలుర కేటగిరిలో కబడ్డీ చెస్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. చెస్ పోటీల్లో అండర్ 17 విభాగంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి కృష్ణమనోహర్ మొదటి స్థానం సాధించగా అదే పాఠశాలకు చెందిన జైదీప్ ద్వితీయ స్థానం సాధించారు. అండర్-14 విభాగంలో విజ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కి చెందిన ఏ ధీరజ్ లక్ష్మీనారాయణ ప్రథమ స్థానం సాధించగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన టి నీరజ్ ద్వితీయ స్థానం సాధించారు కబడిలో ఏపీ ఆర్ ఎస్ పులిగడ్డ విద్యార్థులు ప్రథమ స్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవనిగడ్డ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. అదేవిధంగా అథ్లెటిక్స్ పోటీలలో డిస్కస్త్రోలో బాలుర విభాగంలో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.జయకిత్ ప్రథమ స్థానం బట్ల పెనుమర్రు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎం హర్షవర్ధన్ ద్వితీయ స్థానం మోపిదేవి శ్రీ భాషిత విద్యార్థి యు లోకేష్ తృతీయ స్థానం సాధించారు. అదేవిధంగా షాట్‌పుట్‌లో బట్టలు పెనుమర్రు జడ్పీ స్కూల్‌కు చెందిన ఎం హర్షవర్ధన్ ప్రథమ స్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ జై కేత్ ద్వితీయ స్థానం మోపిదేవి శ్రీ భాషిత విద్యార్థి యు లోకేష్ తతీయ స్థానం సాధించారు. ఎనిమిది వందల మీటర్ల పరుగు పందెంలో పులిగడ్డ గురుకుల పాఠశాలకు చెందిన బి ఎలీషా ప్రథమ స్థానం నాగాలంక జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఆర్ హరీష్ ద్వితీయ స్థానం పులిగడ్డ గురుకుల పాఠశాలకు చెందిన సిహెచ్ సాయిరాం తతీయ స్థానం సాధించారు. లాంగ్ జంప్‌లో పులిగడ్డ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన పి భువనేశ్వర్ ప్రథమ స్థానం నాగాయలంక జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఆర్ హరీష్ ద్వితీయ స్థానం పులిగడ్డ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఎన్ బాలు తతీయ స్థానం సాధించారు. 100 మీటర్ల పరుగు పందెంలో కోడూరు రవితేజ పాఠశాలకు చెందిన కే శివసన్నీ ప్రథమ స్థానం నాగాలంక జడ్పీ పాఠశాలకు చెందిన ఆర్ హరీష్ ద్వితీయ స్థానం పులిగడ్డ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన పి భువనేశ్వర్ తతీయ స్థానం సాధించారు. పోటీలను అవనిగడ్డ ఎంఈఓ ఎన్ శివశంకరరావు ప్రారంభించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివిఎస్‌పి గోపాల్, అవనిగడ్డ సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు కే పూర్ణచంద్రరావు, కార్యదర్శి జి మారుతి, ట్రెజరర్ ఎం ఉదయ్‌కుమార్, ఏడు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం ఘటనపై జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

అచ్యుతాపురం సెజ్‌లో ప్రమాదంపై రాష్ట్రంలోని ప్రజలంతా బాధ పడుతుంటే జగన్ రెడ్డి మాత్రం రాజకీయం చేయొచ్చనే ఆతతతో ఉన్నాడని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు %డ% ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. అచ్యుతాపురం ఘటనకు కారణం జగన్ రెడ్డి నియమించిన అధికారులేనన్నారు. గతంలో తనకు అనుకూలమైన వారిని డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి, అడ్డగోలుగా పని చేయించారన్నారు. పరిశ్రమల్లో కనీసం క్వాలిటీ చెక్ కూడ నిర్వహించని కారణంగానే నేడు ప్రమాదం చోటు చేసుకుందన్నారు. అవన్నీ మరిచి బాధితుల వద్దకు వెళ్లి రాజకీయాలు మాట్లాడ్డానికి జగన్ రెడ్డి సిగ్గుపడాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి అధికారుల్ని అప్రమత్తం చేశారన్నారు. రెండు రోజులుగా అధికారులంతా అక్కడే ఉండి పర్యవేక్షించారని బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటించారన్నారు. ఆస్పత్రల్లో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లి పరామర్శంచారని. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారాని. అయినా జగన్ రెడ్డి ఏదో జరిగిపోయిందన్నట్లుగా ప్రసంగాలు మాట్లాడడం, బాధితులను రెచ్చగొట్టేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. జగన్ రెడ్డి హయాంలో ఎన్నో ఘటనలు చోటు చేసుకున్నా ఏ నాడూ కనీసం స్పందించలేదన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 40 మంది చనిపోతే జగన్ రెడ్డి ఏం చేశాడో సమాధానం చెప్పాలన్నారు. తిత్లీ తుపాను వస్తే విశాఖలోనే ఉన్న జగన్ .. కనీసం బాధితులను పరామర్శించకుండ హైదరాబాద్ పారిపోవడం నిజం కాదా అన్నారు అలాంటి జగన్ రెడ్డి ఇప్పుడు శవం కనిపించగానే వాలిపోయి రాజకీయ వ్యాఖ్యలు చేయడం, రెచ్చగొట్టేలా వ్యవహించడం సిగ్గుచేటు అన్నారు. ఈ ఘటనలో ప్రతి ఒక్కరి నిర్లక్ష్యాన్ని బయటపెడతాం. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనో ఒక్క పెట్టుబడి రాలేదన్నారు. ఇప్పుడు వస్తుంటే వారిని భయెట్టడమే లక్ష్యంగ నీచమైన రాజకీయం చేస్తున్నాడన్నారు శవాలతో రాజకీయం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

వైద్యురాలి మృతిపై నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కలకత్తాలోని అత్యాచార ఘటన ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని, సమగ్ర విచారణ జరిపి దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మచిలీపట్నం నగర కార్యదర్శి కొడాలి సుజాత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మచిలీపట్నం రాజుపేట లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో కలకత్తాలోని జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం ఘటన ఖండిస్తూ క్రోవత్తుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా కార్యదర్శి కొడాలి సుజాత మాట్లాడుతూ ప్రాణం పోసే డాక్టర్లు ఈరోజు భద్రత కరువైందని, దేశంలో మహిళల రక్షణ కొరకు అనేక చట్టాలు ఉన్న పటిష్టంగా అమలు చేయకపోవడం వలన ఈరోజు మహిళలకు భద్రత కరువైందని, కలకత్తాలోని జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచార హత్య ఘటనను ప్రజలందరూ ఖండించాలని, దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని అన్నారు. అనేక రంగాల్లో పనిచేస్తున్న మహిళలు అనేక ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వ చట్టాలు పటిష్టంగా అమలు చేయడం లేదని అన్నారు. జూనియర్ డాక్టర్ పై జరిగిన జరిగిన అత్యాచార ఘటన దుర్మార్గమైనదని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు తమ పని

మచిలీపట్నంలో...

బంటుమిల్లిలో...

ప్రదేశాల్లో భద్రత కల్పించాలని ఆమె అన్నారు. మహిళా డాక్టర్లకు కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన భద్రత కల్పించుటకు తగు చర్యలు వెంటనే తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షులు చిరువోలు విజయలక్ష్మి, కమిటీ సభ్యులుబూర భవాని, తాడంకి స్వర్ణలత, పేటేటి స్రవంతి, పేటేటి లావణ్య, కొడాలి భారతి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బూర. కవిత, యోషిత, పూజిత, కుంపటి లిల్లీ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **బంటుమిల్లి:** కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన ఘోరాన్ని నిరసిస్తూ బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసు అజయ్‌గోష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళ కృష్ణాజిల్లా కన్వీనర్ పరుచూరి ధనశ్రీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ చట్టాలు ఎన్ని చేస్తున్నా మహిళలంటే చిన్నచూపు పోలేదని, మహిళలపై ఆకృత్యాలు ఇంకా జరుగుతూనే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో పలు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నా విద్య శాఖాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.కీర్తి పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలల పనితిరును నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం కెకెఆర్ గౌతమ్ స్కూల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ అసలు పాఠశాలలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సి ఉన్నప్పట్టికీ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటలకు వరకు ప్రత్యేక తరగతుల నిర్వహిస్తు విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెంచుతున్నారని దీనివల్ల కొంత మంది విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల పై విద్యాశాఖాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన చర్యలు తీసుకొని దాతలు లేవు దీంతో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల పాఠశాలలు యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులను మానసిక క్షోభకు గురిచేస్తున్నాయని కాబట్టి నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రవేట్ ,కార్పొరేట్ పాఠశాలలపై గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు

లేదంటే విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మచిలీపట్నం పట్టణ కమిటీ నాయకులు ప్రదీప్, సాయి, జయకర్, కార్తీక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గన్నవరం: సుమారు 50 సంవత్సరాల వయసు కలిగిన ఒక గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం నడుపుతూ వస్తూ, గన్నవరం శివారు నిర్మాణంలో ఉన్న వెస్ట్ బైపాస్ రోడ్‌పై శుక్రవారం తెల్లవారుజామున రోడ్ ప్రమాదానికి గురై మరణించాడని ఆత్కూరు ఎస్సై సురేష్ తెలిపారు. మృతుడు ఆకుపచ్చని తుండు, బిస్కట్ రంగు ఫుల్ హ్యాండ్ చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, మృతుని బండి నెంబరు ఎపి37ఎజి1703 అని, వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం): బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామానికి రంగన్నగూడెం గ్రామానికి చెందిన మొవ్వ శ్రీమన్నారాయణ (60) మందులు తెచ్చుకునేందుకు గ్రామనికి చెందిన ఓ యువకుడి ద్విచక్రవాహనంపై బుధవారం ఉదయం హనుమాన్ జంక్షన్ వచ్చాడు. జంక్షన్లోని కే.ఎస్ టాకీస్ రోడ్ వద్ద ద్విచక్రవాహనం దిగి సమీపంలోని ఓ వైద్యశాలకు వెళ్ళాడు. అనంతరం కనిపించకుండా పోవటంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినా ఫలితం లేకపోవటంతో వీరవల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-గన్నవరం: తేలప్రోలు గ్రామంలో ఒక ఇంట్లో పేకాటతో జూదం జరుగుతుందన్న సమాచారంపై సిబ్బందితో కలిసి శుక్రవారం ఆదినారాయణకు చెందిన ఇంటిపై దాడి చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఇంట్లో సోదాలు జరుపగా ఇంటి యజమాని ఆదినారాయణతో పాటు మరో ఆరుగురు జూదం ఆడుతున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.21,450 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ముషారఫ్ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కోడూరు: హంసలదీవి బీచ్ వద్ద ఈ నెల 18వ తేదీన గల్లంతయిన గుడివాడకు చెందిన యువకుడు అబ్దుల్ ముషారఫ్ (21) మృతదేహం లభ్యమయింది. గత ఆరు రోజులుగా మృతదేహం కోసం ప్రత్యేక బోట్లలో మెరైన్, కోడూరు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం బందరు మండలం కేపిటిపాలెం వద్ద ముషారఫ్ మతదేహం కనిపించినట్లు కోడూరు ఎస్సై పి శిరీష తెలిపారు. మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం చేసి బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాలికకు లైంగిక వేధింపులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నంలోని ముస్తాఖాన్ పేటకు చెందిన బాలిక తనను హైనీ స్కూల్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తున్న సూర్యదేవర కన్న జాషువా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని శుక్రవారం మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తండ్రి తన చిన్నప్పుడే చనిపోయాడని, తల్లి వికలాంగురాలని వాపోయింది. గతంలో గుడివాడకు చెందిన బాలిక ఇతని వేధింపులు తట్టుకోలేక మచిలీపట్నం హాస్టల్‌లోనే ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ ఆదినారాయణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంలో భాగంగా దీన్ దయాల్ స్పర్శ యోజన 2024-25 ఫిలాటలీ స్కాలర్ షిప్ పథకాన్ని అమలు చేయనున్నట్లు మచిలీపట్నం పోస్టల్ డివిజన్ సూపరిండెంట్ కత్తి ఆదినారాయణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఒక్కో విద్యార్థికి నెలకు రూ.500 చొప్పున సంవత్సరానికి రూ.6 వేలు దీన్ దయాళ్ స్పర్ యోజనా ఫిలాటలీ స్కాలర్ షిప్ల అందిస్తామని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకి ఫిలాటలీ డిపాజిట్ ఎకౌంట్ లేదా ఆ స్కూల్ ఫిలాటలీ క్లబ్ అకౌంట్లో మెంబర్ అయ్యి 6వ తరగతి నుండి 9వ తరగతి చదువుకునే విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరంలో 60 శాతం మార్కులు, 55 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని పేర్కొన్నారు.విద్యార్థుల ఎంపిక రెండు విభాగాలుగా ఉంటుందని, మొదటి విభాగంలో ఉత్తీర్ణులైన వారికి రెండవ విభాగంలో ఫిలాటలీ ప్రాజెక్టు పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ స్కాలర్షిప్ అప్లికేషన్ను ఫిలాట్ల స్టాంపులు అతికించి స్పీడ్ పోస్ట్ ద్వారా పోస్ట్ మాస్టర్ జనరల్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ- 520003 వారికి సెప్టెంబర్ 16 తేదీలోపు చేరేలా పంపించాలని సూచించారు.

నిందితులను శిక్షించాలని ర్యాలీ

ర్యాలీలో శ్రీదేవి, గాదె ఆదిలక్ష్మీ, సత్యబాబు, విద్యార్థులు

వత్సవాయిలో...

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి తెలిపారు. మహిళా డాక్టర్‌ను హత్య గావించటాన్ని ఖండిస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో టాలెంట్ స్కూట్ విద్యార్థులతో శుక్రవారం ప్రదర్శన ఖాదర్ సెంటర్ నుండి పంజాబ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించాలని, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు, గంజాయి అరికట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి, కె..వి. టాలెంట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కే. ఖాదర్ భాషా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **వత్సవాయి :** మక్కపేట లో పలు విద్యా సంస్థల విద్యార్థులు మానవహారం నిర్వహించారు.ఈ ప్రదర్శన లో గ్రామం లోని గవర్నమెంట్ స్కూల్, శ్రీ సాయి సెంచరీ హై స్కూల్, ఎంఆర్‌టి కాలేజీ విద్యార్థులు విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పాతబస్తీ వించిపేట టీఎస్పీ స్ట్రీట్‌లో వున్న విద్యుత్ ట్రాన్స్‌ఫారం కింద భాగంలో ఉండటం వల్ల కొండ ప్రాంతంలో చిన్న పిల్లలు ప్రమాదాలకు లోనై, ప్రాణాపాయాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని స్థానిక ప్రజలు సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు దష్టికి తీసుకువచ్చారు. దీంతో విద్యుత్ డిఇకి ప్రత్యేక అదాలత్‌లో బోయి సత్యబాబు వినతిపత్రాలు అందజేశారు. అయినా సంబంధిత అధికారులు స్పందించకపోవటంతో శుక్రవారం స్థానిక ప్రజలతో సంబంధిత ప్రాంతాన్ని కార్పొరేటర్ సత్యబాబు పరిశీలించి బాధితుల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు వెంటనే ప్రమాదకరంగా ఉన్న అన్ని ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కవచాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

బిల్డర్స్ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వివిధ సమస్యల పరిష్కారానికై బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం విజయవాడలోని ఓ హోటల్‌లో గురువారం రాత్రి నిర్వహించారు. దీనికి రాష్ట్రంలోని వివిధ చాప్టర్స్ నుండి సుమారు 100 మంది ప్రతి నిధులు హాజరయ్యారు. రాష్ట్రం నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు శాండ్, నైపుణ్యం గల నిర్మాణ కార్మికులు, ముఖ్యంగా కాంట్రాక్టర్స్ గత ఐదు సంవత్సరాలుగా అంతకు ముందు జరిగిన రోడ్స్, భవనాలు మొదలగు వాటికీ రావలిసిన పేమెంట్స్ గురించి ప్రతినిధులు తీవ్ర బాధను ఆవేదనను వ్యక్తపరిచారు. కార్మికులకు నైపుణ్య శిక్షణకు 'స్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ వారితో బిల్డర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ శాఖ ఎంఓయు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి బిఎఐ రాష్ట్ర శాఖ చైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా స్పా డైరెక్టర్ సిరికొండ రమేష్ పాల్గొన్నారు. అతిధులుగా చెరువు రామకోటయ్య, పూర్వ జాతీయ ఉపాధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరావు, పూర్వ జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి, పి. శేషగిరిరావు , రాష్ట్ర శాఖ కోశాధికారి, ఎన్. నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.కాశీ విశ్వేశ్వరావు, విజయవాడకు చెందిన ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

కొండ ప్రాంత వాసులకు పక్కా ఇళ్లు మంజూరు చేయాలి

50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు

ఇల్లు పడిపోయిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సత్యబాబు

ప్రజాశక్తి, వన్‌టౌన్ : గొల్లపాలెం కొండ ప్రాంతంలో నివసిస్తున్న వారి ఇల్లు కూలిపోయాయని, వారికి వెంటనే పక్కా ఇల్లు మంజూరు చేయాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విఎంసి కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. గొల్లపాలెం గట్టు వాటర్ ట్యాంక్‌పై భాగంలో జి గురవయ్య, చిన్న గురవయ్య సంబంధించి తాటాకు ఇల్లు, రిటైనింగ్ వాళ్ళు గత వారం రోజుల క్రితం కొంత భాగం కూలింది. మిగిలిన భాగం రాత్రి కురిసిన వర్షాలకు జారిపోయింది. ఈ విషయమై ఈనెల 19వ తేదీ మున్సిపల్ కమిషనర్‌కి కార్పొరేటర్ బోయి సత్యబాబు వినతిపత్రం అందించారు. ఎ.ఇ. శ్రీనివాస్ 20న మంగళవారం సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించారు. అంచనాలు తయారు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం విఆర్‌ఓ వెంకటేశ్వర్లు, సురేష్ పరిశీలించేందుకు విచ్చేశారు. సమాచారం అందుకున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు, నాయకులు జై నాగరాజు, సిహెచ్ దుర్గారావు తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుల పరిస్థితిని అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేటివ్ ఇంజనీర్ ప్రసాద్‌కి సంఘటన వివరించారు. బాధితులకు తక్షణ పునరావాసం కల్పించేలా హౌసింగ్ మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు తక్షణం పక్కా ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కి కార్పొరేటర్ బి సత్యబాబు ఈ సందర్భంగా విజ్ఞప్తి వేశారు.

స్వీపర్లకు జీతాలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో 10 సంవత్సరాల నుండి స్వీపర్లు పనిచేస్తున్నారని వీరికి 5 నెలల నుండి జీతం పెండింగ్ చెల్లించాలని లేనిపక్షంలో సెప్టెంబర్ 5 నుండి సమ్మె చేస్తామని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎ.కమల హెచ్చరించారు. పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో స్వీపర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తమకు పెండింగ్ గల జీతాలు వెంటనే చెల్లించాలని, రక్షణ పరికరాలను అందజేయాలని, జీతాలు చెల్లించేంతవరకు పోరాడుతామని నినాదాలు చేశారు. అనంతరం హాస్పిటల్ సూపర్నెండెంట్ హరీష్‌కు సెప్టెంబర్ 5 లోపు స్వీపర్లకు వేతనాలు చెల్లించకుంటే తాము సమ్మె చేస్తామని సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సూపర్నెండెంట్ హరీష్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ తనకు ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయి రాలేదని, వచ్చిన వెంటనే కార్మికులకు వేతనాలు ఇస్తానని చెబుతున్నారని, జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల ఇలానే జరుగుతుందని అన్నారు. కమల మాట్లాడుతూ కార్మికులకు నెలకు 16 వేల వేతనం ఉంటే పీఎఫ్, ఈఎస్ఐ కటింగ్ పోను 11,850 రూపాయలు మాత్రమే స్వీపర్లకు వేతనం వారి ఎకౌంటులో వేస్తున్నారని పిఎఫ్, ఈఎస్ఐ కు ఎంత కటింగ్ అవుతుందో తెలియటం లేదన్నాడు. ఈ కార్యక్రమంలో స్వీపర్లు చేకూరి జయమ్మ, త్రివేణి, కే కష్ణ, హేమలత, శాంతకుమారి, సూపర్వైజర్ విజయ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పార ఎల్లకమ్మ పాల్గొన్నారు.

సిటీ బస్సుల సిబ్బందికి సిఐ సూచనలు

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం సెక్టార్ ట్రాఫిక్ సిఐగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఎమ్.సురేష్ ట్రాఫిక్ నియంత్రణకు, సజావు ట్రాఫిక్‌కు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ సిటీ బస్సులు బస్ స్టాప్‌ల్లోనే ఆపేలా చూస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం, ట్రాపిక్ అస్తవ్యస్తంగా మారకుండా చూడాలనే నిర్ణయంతో ఆర్‌టిసి సిటీ బస్సులు, ఆటోలపై ట్రాఫిక్ సిఐ సురేష్ శుక్రవారం దృష్టి సారించారు. శ్రీనివాస్ మహల్ వైపునుండి వచ్చే బస్సులు చిట్టినగర్‌లోని శ్రీ లీల కూల్ డ్రింక్స్ ఎదురుగా స్పీడ్ బ్రేకర్ వెనుకే ఆపాలని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌లకు తగిన సూచనలిచ్చారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని చోట్లా ట్రాఫిక్ పోలీసులు కేటాయించిన నిర్దిష్టమైన స్టాప్‌ల్లో మాత్రమే ప్రయాణికులను దించడం చేయాలన్నారు.

పరిశ్రమల్లో కార్మికులకు భద్రత, రక్షణ కల్పించాలి

జగ్గయ్యపేటలో...

ఇబ్రహీంపట్నంలో...

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఫార్మాకంపెనీలో భద్రత ప్రమాణాలు పాటించాలని, సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎ.కమల డిమాండ్ చేశారు. పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫార్మా రంగంలో 25 సంవత్సరాలలో అచ్యుతాపురం ఎసెన్షియ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో 18 మంది మృతిచెందడం బాధాకరమన్నారు. గతంలో ఎల్‌జిపాలిమర్‌లో ఘటన జరిగిందని నివారణకు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. ఫార్మా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించి కార్మికుల ప్రాణాలు కాపాడాలని కోరారు. జగ్గయ్యపేటలో కూడా చాలా కంపెనీలు, సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయని, వాటిలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిపై నిఘా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, కోటా కృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పారా ఎలకమ్మ, మున్సిపల్ కార్మికులు భక్తుల బుజ్జి, భద్రమ్మ, చింత కోటమ్మ, కోటా సమాధానం, బి గుణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి ఐడిఏలోని నిఫ్టీ ల్యాబ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఫార్మా కంపెనీలు ఉన్నాయని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. విటిపియస్‌లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిపై నిఘా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్, దేవుళ్ళు, రత్న రావు, పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశం జయంతి

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, ఆంధ్ర కేశరి, టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకులకు ముఖ్య అతిధిగా ఎన్. టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు హాజరై, టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ... స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమీషను భారతీయులపై కాల్పులు జరపగా, వారికి ఎదురు నిలిచి తన గుండెలు చూపిన ధీరుడు, ధైర్యశాలి టంగుటూరి ప్రకాశం పంతులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్‌తో పాటుగా డి.సి.పి గౌతమి షాలి , స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి కె.వి.వి.ఎన్.వి.ప్రసాద్ , పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఎంవీపీ కాలనీ, విశాఖపట్నంకు చెందిన పేరిచర్ల జానకి రామరాజు రూ.1,01,116 లను, పేరిచర్ల రూపవతి రూ.1,01,116లను వారి మేనేజర్ రామకృష్ణ ద్వారా ఆలయంలో అన్నదానానికి విరాళంగా ఆలయ ఎఇఒ రమేష్‌ని శుక్రవారం కలిసి అందజేశారు.

దుర్గమ్మను దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం బిజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు మరియు పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి, భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కె.వి.హైవె ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా 24వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు (2 గంటల) పాటు భవానీపురం పరిధిలోని వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్, హైవే రోడ్, వెంకటేశ్వర ఫౌండ్రి నుండి స్వాతి థియేటర్ వరకు, ఆశ్రమం రోడ్, బేతపూడి అరుణకుమారి రోడ్, బాజీ బాబా మందిరం రోడ్, సభాపతి రోడ్, ఔట్ ఏజెన్సీ, మీరా సాహెబ్ రోడ్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

టంగుటూరి పోరాట పటిమ స్ఫూర్తిదాయకం : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధరరావు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో పుట్టి, రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన ధీరోదత్తుడని కొనియాడారు. 1940-50లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. విద్యలోనూ, రాజకీయంలోనూ, స్వాతంత్ర పోరాటంలోనూ తనదైన ముద్ర వేసుకొని ఎంతో మందికి బాట వేసిన ఆయన్ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విజయవాడ కృష్ణానదిపై ఉన్న బ్యారేజీకి ఆయన పేరు పెట్టడం అందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్‌విడి ప్రసాద్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎల్ రమేష్, డిసిఆర్‌వి

టంగుటూరికి నివాళులర్పిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఆర్ఐ రాఘవయ్య పాల్గొన్నారు. **గన్నవరం:** గన్నవరం పట్టణంలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం పూలమాలలతో అలంకరించి ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పన్యారం విష్ణుమూర్తి, గోపరాజు సత్య పవన్‌కుమార్, మామిళ్ళపల్లి నాగ సుబ్బారావు, తిమ్మరాజు వెంకట సుబ్బారావు, చదలవాడ శివ నాగేశ్వరరావు, ఆదిత్య, పుర ప్రముఖులు కెవిఆర్ కిషోర్, ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ జి.బాలసుబ్రహ్మణ్యం, మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ డి.టి.వి.కృష్ణారావు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **ఉయ్యూరు:** ఉయ్యూరు నగర ఎంచాయతీ కార్యాలయంలో టంగుటూరి చిత్రపటానికి నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో టంగుటూరి చిత్రపటానికి గ్రామీణ విభజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్‌రామ్ పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, టిడిపి జిల్లా కార్యదర్శి బండే రాఘవ, మేడికొండ విజయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి కృషి : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పి.శ్రావణ్‌కుమార్‌తో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చల్లపల్లి లోని 30 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివద్ధి చేయనున్నట్లు తెలిపారు. తద్వారా చల్లపల్లి ఆసుపత్రిలో వైద్యుల సంఖ్య ఎనిమిది నుండి 11కు పెరుగుతుందన్నారు. అందుకు అనుకూలంగా సిబ్బంది సంఖ్య పెంచి అదనపు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా అవనిగడ్డ ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ జనరల్ సర్జన్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఆసుపత్రుల అభివృద్ధి ప్రతిపాదనలు వైద్య విధాన పరిషత్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు ఈ సమావేశంలో అవనిగడ్డ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్, ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ పిల్లలకు ఉచిత వైద్య శిబిరం, పెద్దలకు ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. మండలంలోని కవుతరం గ్రామ లో కానూరు వారి కమ్యూనిటీ హాల్‌లో ఉదయం తొమ్మిది నుండి ఒంటిగంట వరకు జరుగు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపులో 15 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రెడ్డి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. డాక్టర్ అట్లూరి విద్యాసాహితి అన్ని వయస్సుల వారికి దంత పరీక్షలు నిర్వహించి మందులు అందించనున్నట్లు తెలిపారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక చౌదరిపేటలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో టూటౌన్ సిఐ నాగప్రసాద్ సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, యాంటీ గంజా, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. శుక్రవారం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో టూటౌన్ సిఐ నాగప్రసాద్, సిసియస్ సిఐ రమణమ్మ అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతి విద్యార్థి వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని, టూ వీలర్ వాహనం నడిపే వారు విధిగా హెల్మెట్, ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ మోటారు వాహనాల చట్టాలను గౌరవించి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. మాదకద్రవ్యాలు దూరంగా ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ గౌరిమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి కార్మికులకు బకాయిలు చెల్లించాలి : సిఐటియు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో శానిటేషన్ వర్కర్స్ గా పని చేస్తున్న వారికి పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు కృష్ణాజిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, ఈఎస్ఐ,పిఎఫ్ స్లిప్పులు ఇప్పించాలని, ఈఎస్ఐ యాజమాన్యం వాటా చెల్లించాలని కోరుతూ శుక్రవారం మచిలీపట్నంలోని డిసిహెచ్ ఏడీకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం, ఉయ్యూరు పామర్రు గూడూరు, అవనిగడ్డ ఆసుపత్రిలో మరియు ఎన్టీఆర్ జిల్లాలలో జగ్గయ్యపేట, నందిగామ ప్రభుత్వ ఆస్పటల్ మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో శానిటేషన్ వర్కర్స్‌గా పనిచేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలల నుండి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వేతనాలు చెల్లించక, కిరాణా సరుకులు అప్పు ఇవ్వక కార్మికులు అనేక ఇబ్బందులు

పడుతున్నారని, నెలనెలా వేతనాలు అందక కార్మికుల జీవనస్థితి మరింత ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుందని, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన అధికారులను కోరారు. గత పది సంవత్సరాల పైబడి నుంచి పనిచేస్తున్న వీరికి ఈఎస్ఐ పిఎఫ్ స్లిప్పులు అందించలేదన్నారు. అలాగే పీఎఫ్ కు సంబంధించి యాజమాన్య వాటా కూడా కార్మికుల వద్ద నుండి కట్టించటం దారుణమైన పరిస్థితి అని వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్.జయరావు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో స్కాలర్‌షిప్ పథకం

ప్రజాశక్తి-గుడివాడ : దీన దయాల్ స్పర్ష్ యోజన పథకం 2024 ద్వారా పోస్టల్ శాఖ విద్యార్థులకు రూ.6 వేల వరకు స్కాలర్షిప్ ఇస్తుందని దీని కొసం విద్యార్థుల నుండి అప్లికేషన్లు ఆహ్వానిస్తున్నట్లు గుడివాడ పోస్టల్ డివిజన్ సూపర్‌డెంట్ చల్లా అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కోసం విద్యార్థుల ఎంపిక కాంపిటేటివ్ ఎగ్జాం ద్వారా చేయబడుతుందన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు నెలకు రూ.500 చొప్పున ఒక సంవత్సరం పాటు పోస్టల్ శాఖ ఉచితంగా రు.6 వేలు స్కాలర్షిప్ మంజూరు చేస్తుందన్నారు. సంబంధిత స్కూల్ యాజమాన్యం, హెచ్‌ఎంల ద్వారా ఈ స్కాలర్షిప్‌కు విద్యార్థులు అప్లికేషన్ ధరహస్తు చేయలని అప్పారావు తన ప్రకటనలో కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఉయ్యూరు విద్యుత్ సబ్ స్టేషన్కు మరమ్మతుల నిర్వహణ కారణంగా శనివారం సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరు డి. కష్ణనాయక్ శుక్రవారం ఓప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో వేయుచున్న శ్రీ గంగా పార్వతి సమేత సామేశ్వర స్వామి ఆలయం పున నిర్మాణం నిమిత్తం గన్నవరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన బండి భాస్కర్, చక్రి లు 1.05.000 రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగేశ్వరరావు శర్మ, గ్రామ ఉపసర్పంచ్ బెజవాడ వెంకటకష్ణారావు, ఆలయ చైర్మన్ నక్క శ్రీమన్నారాయణ కొట్టే రాజా మరిదు తిరుపతిరావు మరిదు శ్రీను గాలి రాకడ రాజు చిన్నాల కష్ణ ఈతాకుల ప్రసాద్ పల్లగానీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతి రైతూ భూసార పరీక్ష చేయించాలి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరావు, ఎంఎఒ లక్ష్మీ తేజస్వి, ఏరీస్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు మట్టి నమూనా సేకరించి లైవ్ లో రైతులకు మట్టి నమూనా పరీక్షల్లో ఉన్న నత్రజని, కార్బన్, పిహెచ్ సేకరించి లైవ్ లో రైతులకు మట్టి నమూనా పరీక్షల్లో సేంద్రీయ కర్బన శాతం ఎంత మోతాదులో ఉండాలో రైతులకు నేరుగా పరీక్ష నిర్వహించి అవగాహన కల్పించారు. మట్టి నమూనా పరీక్ష ద్వారా ఎటువంటి ఉపయోగాలు ఉంటాయి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సూరంపల్లి సర్పంచ్ ఈలప్రోలు శ్రీనివాసరావు, సూరంపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

హేమంత్ ఆలిండియా ర్యాంకు

ప్రజాశక్తి-చల్లపల్లి: సిఎంఎ ఇంటర్ ఫలితాల్లో చల్లపల్లి యువకుడు సత్తాచాటాడు. ఆలిండియా స్థాయిలో 36వ ర్యాంకును సాధించి ప్రశంసలు అందుకున్నారు. చల్లపల్లికి వేముల హేమంత్ శుక్రవారం విడుదలైన సీఎంఏ ఇంటర్ ఫలితాలలో ఆలిండియా 36 ర్యాంక్ సాధించాడు. గతంలో విడుదలైన సీఏ ఇంటర్ ఫలితాల్లో కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. విజయవాడ గురుకుల్ కళాశాలలో హేమంత్ విద్యాభ్యాసం చేస్తున్నాడు. ఆలిండియా స్థాయిలో మంచి ర్యాంకు సాధించిన హేమంత్‌ను పలువురు అభినందించారు.

అంతరిక్ష పరిశోధనా దినోత్సవం

ప్రజాశక్తి-ఉంగుటూరు: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేసిన సేవలు అభినందనీయం అని చంద్రయాన్ - 3 వంటి మరెన్నో పరిశోధన లు జరపడానికి విద్యార్థిని, విద్యార్థులందరూ ఆ విధంగా ఎదగాలి అని విఆర్ సిద్ధార్థ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ విజయశంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విభాగం వారు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జాతీయ అంతరిక్ష పరిశోధన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన విజయ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తాను ఎంచుకున్న విభాగంలో విజేతగా నిలిచేందుకు పట్టుదలతో అధ్యయనం చేయడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసిఈ విభాగాధిపతి డాక్టర్ బి నాంచారయ్య, డీన్ డాక్టర్ సిహెచ్ శాంతి రాణి, డాక్టర్ జి సాగర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, చైర్మన్ సుంకర రామబ్రహ్మం, కార్యక్రమ కో ఆర్డినేటర్ ఎం కె కిషోర్ తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకుని ఏజీఅంర్‌ఎస్‌ఎస్ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్రం విభాగంఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాలకొల్లు ప్రభుత్వ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు పి.వెంకటరమణ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 23న చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్ను అక్కడ దింపిన సందర్భంగా ప్రతి ఏటా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. అంతరిక్ష మేటిగా నిలవడానికి అవసరమైన నిపుణులను మన దేశం తీర్చిదిద్దుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ అన్నారు. ఈ సందర్భంగా రాకెట్ నమూనాలను ప్రదర్శించి, ఇస్రో సాధించిన విజయాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వీడియో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రత్యేక అధికారి కె.సత్యనారాయణ, భౌతికశాస్త్ర అధిపతి జె.హరీశ్చంద్ర, అధ్యాపకుడు ఎం.సతీశ్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు షూస్ వితరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: స్థానిక నోబుల్ కాలనీలోని కెఎన్‌హెచ్ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 15 వేల రూపాయల విలువ గల కాన్వాస్ షూస్ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ పాల్గొని ఆయన చేతుల మీదుగా బాలురందరికి కాన్వాస్ షూస్ అందజేశారు. హాస్టల్‌లో సుమారు 50 మందికి పైగా బాలురు ఆశ్రయం పొందుతున్నారు. వారంతా పేద కుటుంబాల నుంచి వచ్చిన కారణంగా వారికి సరైన షూస్ లేకపోవడంతో మైత్రీ ఫౌండేషన్ సభ్యులు, లైఫ్ స్టైల్ ఫుట్ వేర్ అధినేత చొప్పర అనిల్ కుమార్, విజయవాడ పాపులర్ కంపెనీ యాజమాన్యం సహకారంతో హాస్టల్ బాలురకు అందజేశారు. ఈ సందర్భంగా హాస్టల్ యాజమాన్యం మరియు హాస్టల్ బాలురు చొప్పర అనిల్‌కి మైత్రీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి పనులపై విస్తృతంగా గ్రామసభలు

పలు సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేత

ప్రజాశక్తి - మైలవరం : సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పలువురు అధికారులు పేర్కొన్నారు. పలు గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. మైలవరంలో జరిగిన గ్రామసభలో సిఐ దాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గంజాయి అమ్మినా, సేవించినా సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఎవరైనా సమాచారమిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. నిధుల లభ్యతను బట్టి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పలువురు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** గ్రామాలు నూతన హంగులు సంతరించుకునే పరిస్థితి చంద్రబాబు పాలనలో వచ్చిందని మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. రెడ్డిగూడెం గ్రామపంచాయతీలో ఆయన శుక్రవారం గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సిసి రోడ్లను నిర్మించారన్నారు. చాలా చోట్ల రహదారులపై పశువులను కట్టేయడం, గృహనిర్మాణాల కోసం తోలిన రాళ్ళు, ఇసుక నెలల తరబడి ఉంచడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయని రెడ్డిగూడెం గ్రామ సభలో ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేశారు. పశువుల, గృహ నిర్మాణ సామగ్రి రహదారులపై నెలల తరబడి నిల్వ ఉంచినప్పటికీ ఏ అధికారి, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదని ఫిర్యాదు చేశారు. ఇలా రహదారిపై అడ్డుగా ఉండటంతో వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని కనుక వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గ్రామ సభలో ఫిర్యాదు చేశారు. రెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో దళితవాడలోని సమస్యలపై వసంత యువసేన నాయకులు, టిఎన్‌టియుసి మండల అధ్యక్షులు చాట్ల బాబూరావు వినతిపత్రం అందజేశారు. గ్రామ సభ అధికారి సెక్రెటరీ రామారావుకు ఈ వినతి అందజేశారు. దళితవాడలో సమస్యలను వసంత యువసేన నాయకులు మాతంగి రామారావు, చాట్ల అచ్చయ్య ఆధ్వర్యంలో గుర్తించామన్నారు. దళితవాడలో సిసి రోడ్లు 890 మీటర్లు ఇంకా వేయాల్సి ఉందని తెలిపారు. సిసి రోడ్లతో పాటు పక్కా డ్రైన్లు నిర్మించాలని కోరారు. దళితవాడ స్మశానంలో జంగిల్ క్లియర్ చేయాలనీ, వానకాలం, ఎండాకాలం దళిత ప్రజలు నిలువ నీడ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్మశానంలో షెడ్ నిర్మించాలని, చిన్న వాటర్ ట్యాంక్ నిర్మించాలని అధికారులను కోరారు. పడమటి గూడెం కూలిన వంతెనను పునర్నిర్మించాలని కోరారు. జగ్గవరపు గట్టు దగ్గర ఇళ్ళ ప్లాటుల దగ్గర నుంచి కోటవారి చెరువు కు వెళ్లే కాలువ కట్ట రోడ్డుకు గ్రావెల్ తోలించాలని, పంట కాలువలు బాగుచేయాలని కోరారు. వినతి ఇచ్చినవారిలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. **కంచికచర్ల :** గండేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి జిల్లేపల్లి రత్నాకర్ అధ్యక్షతన శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పౌర విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో నిర్వహిచారు. స్పెషల్ ఆఫీసర్ ఇఒ పిఆర్‌డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కూలీలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకుడు గుంటలు, పొలాల్లో గుంటలు, పశువుల గొర్రెలు షెడ్లు, నీటిపారుదల జరిగే ప్రదేశాలను శుభ్రపరుచుకొనేందుకు తదితరులు పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనులకు వచ్చే వారిని, గ్రామస్తులను పైన తెలిపిన విధంగా వారి వారి పొలంలో గాని సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల గురించి కానీ ఏదైనా సమస్య ఉంటే లిఖితపూర్వకంగా తెలుపగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొక్క రవికుమార్, ఏపీవో రమాదేవి, బి ఎఫ్ టి నాగేశ్వరావు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్స్, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ బొక్క మోహన్ పాల్గొన్నారు. **విసన్నపేట :** ఉపాధి హామీ సమస్యలను పరిష్కరించాలని విస్సన్నపేట గ్రామసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు అధికారులకు వినతి పత్రం అందజేశారు. పని దినాలను 200 రోజులకు పెంచాలని పే స్లిప్పులు ఇవ్వాలని రెండు పూటల పని రద్దుచేసి కనీస వేతనం 600 పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి శ్రీనివాసరావు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** ఉపాధి హామీ పథకం ప్రాధాన్యతను గ్రామాల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చీమలపాడు గ్రామంలో సర్పంచ్ మోర్ల లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పంట పొలాలలోనూ గ్రామాలలోనూ అభివద్ధి పనులు జరుగుతాయని ఆ విషయంలో ప్రజలతోపాటు రైతులు కూడా పూర్తి అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చీమలపాడు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై అధికారులకు వినతిపత్రం అందించారు. గ్రామసభల్లో ఉపాధి హామీ ద్వారా నిర్వహించే పనులను గుర్తించి ప్రజా సమస్యలపై ప్రజల ద్వారా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమలలో ఎంపిడిఒ రవికాంత్ మండల తహశీల్దార్ బి.ఆసియ్యా ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ లక్ష్మి ఉపాధి హామీ ఎపిఒ రామారావు వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖలకు చెందిన స్పెషల్ ఆఫీసర్లు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు ఎంపిహెచ్‌డబ్ల్యుఒలు ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్ల చెవిటికల్లు రోడ్డు వెంబడి ఆక్రమణలకు గురైన ఇళ్లను తొలగించాలంటూ అంబేద్కర్ కాలనీలో నివసిస్తున్న పేద వారికి నోటీసులు ఇవ్వటం చాలా అన్యాయం అని ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ అన్నారు. కంచికచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం పంచాయతీ సర్పంచ్ వేల్పుల సునీత అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పౌర విజ్ఞాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు, అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కయ్యి వందల కుటుంబాలును ఆక్రమణలు తొలగింపు పేరిట రోడ్డు మీద పడవెయ్యడం దారుణమని, వారికి న్యాయం చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. స్పెషల్ ఆధికారి ఈఓపిఆర్డీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పనులను గుర్తించి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సర్పంచ్ వేల్పుల సునీత మాట్లాడుతూ గ్రామాలు బాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, గ్రామాలకు ఆదాయం పెంచేలా ప్రణాళికలు రూపొందించేందుకు గ్రామ సభలో చర్చించనున్నామని తెలిపారు. రైతులు, రైతు కూలీలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డు మెంబర్లకు, ఎంపిటిసిలకు తెలియకుండా పలు అభివృద్ధి పనుల కోసం ప్రవేశపెట్టిన తీర్మానాలను గ్రామసభ తిరస్కరించింది. పంచాయితీ సభ్యులు ఎంపీటీసీ లతో సంప్రదించి అవసరమైనచోట్ల నిధులు మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత, కార్యదర్శి బ్రహ్మం, ఎంపిటిసి సభ్యులు బర్రె ఉదయ్ కిరణ్, మాడుగుల మధు, ఏపివో రమాదేవి, ఏపియం భాస్కరరావు, సచివాలయం సిబ్బంది, వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. **విసన్నపేట :** నరసాపురం గ్రామ సభలో పాల్గొన్న ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాస్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా గ్రామాల్లో తమ గ్రామాల నుంచి కాలువల ద్వారా నీళ్లు వెళ్తాయి కానీ తాగునీరు లేదని ఇలాంటి పరిస్థితులపై త్వరలోనే సమీక్ష చేసే సమస్య పరిష్కారానికి మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు(బుడ్డియ్య) మండల టిడిపి అధ్యక్షుడు మట్టా వేణు మండల టిడిపి నాయకులు డాబా శీను స్పెషల్ ఆఫీసర్, గ్రామ సర్పంచ్ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** గ్రామ పంచాయతీల అభివృద్ధికే ఈ ప్రత్యేక గ్రామసభలు అని గంపలగూడెం మండలం ప్రత్యేక అధికారి వెంకట నారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి విడుదలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అభివద్ధికి నిధులు మంజూరైనట్లు వివరించారు. మండల వ్యాప్తంగా ఐదు కోట్లు నిధులు మంజూరు కాగా,ఆయా పనుల నిమిత్తం ఈ గ్రామ సభల్లో ఏకగ్రీవ తీర్మానం తీర్మానాలు జరుగుతాయి అన్నారు. అంతేకాదు గ్రామంలో అనేక పనులకు ఈ సభలో అధికారులు, ప్రజల సమక్షంలో తీర్మానాలు ఏకగ్రీవం కాగా, ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభలు జరుగుతాయి. సర్పంచి కోట పుల్లమ్మ, నాయకులు ఆర్.వీరారెడ్డి,కే. రవికుమార్, ఎంపీడీవో ఎం చెన్నయ్య, ఏపీవో వెంకటేశ్వరరావు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మైలవరం

రెడ్డిగూడెంలో దళితవాడ సమస్యలపై మండల అధికారులకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

విస్సన్నపేటలో...

వీరులపాడు : జుజ్జూరు కేంద్రంలో జుజ్జూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ గ్రామీణ అభివృద్ధి గ్రామ సభ నిర్వహించారు. ఎండిఒ అరుంధతి దేవి వైస్ ఎంపిపి నాగుల్ మీరా సర్పంచి రామ ఒత్తు కోటి పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. జయంతి గ్రామం పంచాయతీ కార్యాలయంలో జరిగిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ గ్రామ సభలో తహశీల్దార్ రాధా కిషోర్ నరసరావు పాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జోగేంద్ర ప్రసాద్ చౌటపల్లి చట్టనవరం గ్రామాల్లో వెలుగు ప్రాజెక్ట్ ఆఫీసర్ మరి 22 గ్రామపంచాయతీలో గ్రామ మహాసభలు జరిగాయి. **తిరువూరు :** తిరువూరు మండలం, మల్లెల గ్రామంలో సర్పంచ్ వంగూరు మరియమ్మ అధ్యక్షతన గ్రామ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో చేసిన, ఈ సంవత్సరంలో చెయ్యాల్సిన ఉపాధి హామీ పనుల అంచనాలను రూపొందించి చర్చించి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గాయత్రి, పంచాయతీ కార్యదర్శి మీరా సాహెబ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులతో గ్రామాలను అభివద్ధి చేసుకోవాలని తిరువూ రు ఆర్డీవో కే మాధవి అన్నారు. శుక్రవారం మండలం లోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం గ్రామ సభ లు జరిగాయి. లక్ష్మీపురం గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామ సభల ద్వారా ఆయా గ్రామాల్లో గుర్తించిన ప్రధాన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేయదగిన 82 రకాల అభివృద్ధి పనులను, జాబ్ కార్డుదారుల వ్యక్తిగత ఉపాధి అవసరాలను తిరువూరు ఎంపీడీవో నాగేశ్వరరావు వివరించారు.

తిరువూరులో నిర్వహించిన గ్రామసభ

కిడ్నీ వ్యాధి, విష జ్వరాలను అరికట్టాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలం లోని తండాల్లో ఏ ఇంట్లో చూసినా కిడ్నీ రోగులు విష జ్వరాలతో మంచం పట్టిన ప్రజానీకం కనిపిస్తున్నారని ప్రభుత్వం వెంటనే కిడ్నీ వ్యాధులతో పాటు విశ్వ జ్వరాలను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ అన్నారు. కిడ్నీ వ్యాధుల సమస్యలపై శనివారం (ఈనెల 24న) జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని చీమలపాడు రామచంద్రపురం పెద్ద తండా లక్ష్మీపురం కేశ్య తండా గ్యమా తండా కుమ్మరి కుంట తండా రేపూడి గొల్లమందల తండా కంభంపాడు కోమటికుంట గ్రామాల్లో ఆటోతో మైక్ ప్రచారం నిర్వహించారు. గిరిజన తండాల్లో గిరిజనులు విష జ్వరాలతో మంచాలు పట్టారని, జిల్లా కలెక్టర్ వెంటనే విష జ్వరాలపై సమీక్ష నిర్వహించి యుద్ధ ప్రాతిపదిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ధర్నాలో ప్రజలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, మండల నాయకులు పి.ఆనందరావు, ఎం.సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రోజు రోజుకూ ఆడ పిల్లలపై, పాఠశాలల్లో మైనర్ బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని వాటి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఐద్వా పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల క్రితం చిట్టినగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల లెక్కలు మాస్టారు ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తీరును తెలుసుకున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పశ్చిమ సిటీ కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి, సభ్యురాలు కె.వి. రత్నంలు గురువారం టూటౌన్ సిఐ ఎస్. కొండలరావును కలిసి సంబంధిత లెక్కలు ఉపాధ్యాయుడు పోతిన హేమసాయిని కఠినంగా శిక్షించాలని వినతి పత్రం అందజేశారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి : ఎఒ

ప్రజాశక్తి - మైలవరం : రైతులు తాము పండించిన పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతే ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందాలంటే ఈ క్రాప్ నమోదు తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారిని సంధ్యారాణి శుక్రవారం తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 6,500 ఎకరాలలో ఈ క్రాప్ నమోదు చేశామన్నారు. సెప్టెంబర్ 15 వరకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవచ్చుని, రైతులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యాలయాల తనిఖీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూచనలు మేరకు రెడ్డిగూడెం మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మణిబాబు రంగాపురం ఆరోగ్య సిబ్బంది, గురుకుల అంబేద్కర్ స్కూల్, కస్తూరిబా బాలికల జూనియర్ కాలేజీని సందర్శించారు. రెండు హాస్టల్లోని ప్రతి గదిని పరిశీలించారు. వాటర్ ట్యాంక్‌లను, వంటశాలలను, లెట్రిన్, బాత్రూం గదులను పర్యవేక్షించి ఈగలు, దోమలు రాకుండా తగు సలహాలిచ్చారు. విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి, దోమలు, నీటిద్వారా వచ్చే వ్యాధులు గురించి బాలికలకు అవగాహన కల్పించారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో, నీరు నిల్వచేసే గుంటలో లార్వా ఉన్నట్టు గుర్తించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది శిరో తేజస్విని, వాణి, సురేష్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

సమస్యలపై ఏకరవు

- ఉపాధి హామీలో అవకతవకలపై నిలదీతలు
- గ్రామసభల్లో అధికారులకు చుక్కెదురు

పెడనలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-పెడన: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామసభల్లో అధికారులకు చుక్కెదురైంది. మండల పరిధిలోని నడుపూరు పంచాయతీలోని ఈఓఆర్‌డి మద్దాలి జయరాం, పలు శాఖల అధికారులను గ్రామస్తులు నిలదీశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో అవకతవకలు జరుగుతున్నాయని, పంట బోదేలు, కాలువలు తవ్వకాల్లో లోతు ఉండడం లేదని కేవలం పిచ్చిమొక్కలు తొలగిస్తేనే పని దినాలుగా గుర్తిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి చెరువులోకి పశువులు దిగుతున్నాయని, దీని వల్ల నీరు కలుషితమవుతుందని, ఆ నీటినే పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తున్నారని, వాటిని తాగడం ద్వారా వ్యాధులు బారిన పడుతున్నామని మండిపడ్డారు.

గ్రామసభలో ప్రజలు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు వంటి సౌకర్యాలు లేవంటూ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే సచివాలయంలో పలువురికి చెప్పినా పట్టించుకోవడం లేదంటూ వాపోయారు. దీంతో అధికారులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సమావేశం జరుగుతుండగానే అధికారులు వేరే గ్రామానికి వెళ్లిపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. మడక సచివాలయం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీడీవో రెడ్డయ్య అధ్యక్షత వహించారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా పనికి వెళితే కనీస సౌకర్యాలైన మంచినీరు, టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, లాంటివి కూడా ఏర్పాటు చేయలేదని ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చారు. తాను కేవలం ప్రభుత్వం అందించే పథకాలను వివరించడానికి మాత్రమే వచ్చానని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవోను సంప్రదించాలని సూచించారు. లంకలగుంటతో పాటు పలు గ్రామాల్లో ప్రజలు సమస్యలపై ఏకరువు పెట్టడంతో అధికారులు నిరుత్సాహంతో వెనుదిరిగారు. బల్లిపర్రు పంచాయతీలో సర్పంచ్ జోగి నాగ వరలక్ష్మి రమణ, కార్యదర్శి నాగరాజు సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. **మోపిదేవి:** మోపిదేవి మండలంలోని కొక్కిలిగడ్డ గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ రాంబాబు ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి వాకా రవికుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సభ కన్వీనర్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు గ్రామసభ ఉద్దేశాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామసభ నిర్వహణ గురించి తనకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని సర్పంచ్ రాంబాబు కార్యదర్శి వాకా రవికుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ నిర్వహణలో కార్యదర్శి తనకు సహకరించడం లేదంటూ ఒక దశలో సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరైన ఎస్సై వీర వెంకట సత్యనారాయణ గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల రాణి, ఉప సర్పంచ్ ముమ్మనేని బాబురావు పాల్గొన్నారు.

మోపిదేవిలో...

వీధి దీపాలు వేసేదెవరు?

ప్రజాశక్తి-మోపిదేవి: గ్రామంలో వీధి దీపాలు పోయి నెలలు గడుస్తున్నాయని, వీధి దీపాలు వేసేది ఎవరో చెప్పాలంటూ తూర్పు దళితవాడ ప్రజలు గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వెంకటాపురం గ్రామ సర్పంచ్ తుమ్మ సోములమ్మ అధ్యక్షతన పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో రామలింగేశ్వరరావు పాల్గొని సభ ఆవశ్యకతను తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటుచేసిన కాలనీలో రహదారులు నిర్మాణం, శ్మశానవాటిక అభివృద్ధి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలం మెరక, కాంపౌండ్ వాల్ నిర్మాణం, కృష్ణమ్మ చెరువు ఉపాధి హామీ చట్టంలో భాగంగా పూడిక తీత చేపట్టాలంటూ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో భాగంగా గ్రామస్తులు చెప్పిన పనుల విషయమై సర్పంచ్, గ్రామస్తులకు కొద్దిసేపు వివాదం నెలకొంది. పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా ఏం అభివృద్ధి చేశారంటూ సర్పంచ్‌ను నిలదీయగా ఉన్నంతలోనే చేశామంటూ దురుసుగా సమాధానం చెప్పారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-బంటుమిల్లి, చల్లపల్లి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం దేశవ్యాప్తంగా అమలవుతుందని, దీని ద్వారా గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బంటుమిల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. బంటుమిల్లిలో చేపట్టవలసిన పనుల జాబితాను ఏపీడిం శర్మ చదివి వినిపించారు. బంటుమిల్లిలో 23 సీసీ డ్రెన్లు, 6 సిసి రోడ్లు ప్రతిపాదించగా గ్రామసభ ఆమోదించింది. గ్రామసభ ఆమోదించిన పనులన్నీ చేపట్టడం జరుగుతుందని, కొత్తగా ఏవైనా పనులు ప్రతిపాదిస్తే వాటిని తదుపరి గ్రామసభలో ఆమోదించి చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పనులు కోరేవారు దరఖాస్తు చేసిన 15 రోజుల్లో పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి కనీసం వంద రోజులు పని కల్పించాలని లక్ష్యం అన్నారు. ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్, తాగునీటి కుళాయి, టాయిలెట్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అదే విధంగా ప్రతి గ్రామంలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వాటర్ కన్జర్వేషన్ సదుపాయాలు కల్పించడం, గ్రామాలకు లింక్ రోడ్లు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు నిర్మించడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఉపాధి హామీ పనులు సోషల్ ఆడిట్ చేయడం జరుగుతుందన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ బంటుమిల్లిలో ఉపాధి హామీ కింద పనులు చేపట్టేందుకు రూ.23 కోట్ల కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేతో కలసి పంచాయతీ కార్యాలయం వద్ద డ్రైనేజీ పరిశీలించారు. పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి బంటుమిల్లిలో డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలు గురించి ఆరా తీశారు. ఈ సభలో ఎంపీడీవో డి. రామకృష్ణశర్మ , తాసిల్దారు భరత్ రెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

చల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్

ఉంగుటూరులో...

చల్లపల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

మాట్లాడుతూ చల్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం మరొక అడుగు ముందుకు వేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని నిర్ధాక్షిణ్యంగా అమలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం చేసి వ్యాపారులకు 15 రోజులు గడువిచ్చి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలని నెల రోజుల్లో గ్రామంలో మార్పు తేవాలని కలెక్టర్ ఆదేశించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా చల్లపల్లి మండలానికి మూడు కోట్లకు పైగా నిధులు చల్లపల్లి గ్రామానికి రూ.2.60 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలో బైపాస్ డ్రైనేజీ నిర్మాణం, గ్రామంలో నూటికి నూరు శాతం సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. డ్రైనేజీలు కూడా పూర్తిస్థాయిలో అభివద్ధి చేస్తామన్నారు. గ్రామంలో జరుగుతున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం స్ఫూర్తిదాయకం అన్నారు. సర్పంచ్ కష్ణకుమారికి కేంద్ర ప్రభుత్వ సత్కారము, గుర్తింపు గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణకుమారిని జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, డ్వామా పీడీ సూర్యనారాయణ, డీవైఈఓ జ్యోతిర్మయి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, తహసీల్దార్ డీ.వనజాక్షి, ఎంపీడీఓ చేకు చినరాట్నాలు, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్ డి.కృష్ణవేణి పాల్గొన్నారు. కవుతరం పంచాయతీ గ్రామ సభలో తాసిల్దార్, స్పెషల్ ఆఫీసర్ టీ మల్లికార్జునరావు పాల్గొని ఉపాధి హామీ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఈవోపీఆర్డి దిలీప్ కుమార్, కార్యదర్శులు ఏజేయల్ నరసింహారావు, సిహెచ్ ఉమామహేశ్వరరావు, ఎలీషారావు పాల్గొన్నారు. **గన్నవరం:** ఉపాధి హామీ నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు అల్లాపురం పంచాయతీ కార్యదర్శి సత్యంబాబు తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ఉపసర్పంచ్ అవుటపల్లి శివప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బుద్దవరం పంచాయతీలో సర్పంచ్ బడుగు బాలమ్మ అధ్యక్షతన సభ జరిగింది. చెత్త తరలింపుకు యంత్రం కొనుగోలుకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. **ఉంగుటూరు:** ఉపాధి హామీ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు ఎంపిపి వడ్లమూడి సరోజిని అన్నారు. మండలంలోని పొట్టిపాడు గ్రామంలో సర్పంచ్ కత్తుల జ్యోతి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ప్రత్యేక అధికారిణి పద్మారాణి, పంచాయతీ కార్యదర్శి క్రుపాకుమార్ పాల్గొన్నారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, దోమలు వృద్ధి కాకుండా మందులు పిచికారీ తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. **హనుమాన్‌జంక్షన్ (గన్నవరం):** రంగన్నగూడెంలోని కమ్యూనిటీ హాలులో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాపులపాడు తహశీల్దారు వి.నాగభూషణం గ్రామస్తుల నుంచి సూచనలు, సలహాలు తీసుకుని పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో గ్రామ ప్రముఖులు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, ఎంపిటిసి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎంపిసిఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు పాల్గొన్నారు. **పెదపారుపూడి:** పెదపారుపూడి పంచాయతీ కార్యాలయంలో జరిగిన సభలో ఉపాధి హామీ పనుల గుర్తింపు, కూలీలకు వేతనాలు, జాబ్‌కార్డులు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి వంగ శ్రీనివాస్ (వంశీ), తహశీల్దార్ వై.రంగారావు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** గండిగుంటలో జరిగిన గ్రామ సభలో ఎంపీడీవో విమాదేవి పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, సమిష్టి కృషితో గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీడీవో అన్నారు. **అవనిగడ్డ:** నియోజకవర్గంలో ఉపాధి నిధులు రూ.18.40 కోట్లతో 391 సీసీ రోడ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. అవనిగడ్డ గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. అవనిగడ్డ గ్రామంలో ఉపాధి హామీ ద్వారా కోటి 94 లక్షల రూపాయలతో 28 సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రానున్న రెండేళ్లలో అన్ని రోడ్లను సిసి రోడ్లుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఎంపీడీవో ఎం మరియా దేవి, వైస్ ఎంపీపీ దిడ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల:** ఘంటసాల మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఘంటసాల, చంపాలం ఆచంపాలెం, చినకళ్లేపల్లి, తాడేపల్లి, కొడాలి, తెలుగురావుపాలెం, ఘంటసాలపాలెం, చిట్టూర్పు, పంచాయతీల్లో సర్పంచుల అధ్యక్షతన జరిగాయి. ఆయా గ్రామ సభల్లో పంచాయతీ రాజ్ శాఖ ఏఈ జె.నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.కిషోర్, ఏపీవో ఎస్.రాజ్ కుమార్, టీఏ సీహెచ్.అలివేలుమంగమ్మ, ఈఓలు టి.జయలక్ష్మీ, వి.వెంకటేశ్వరరావు, బీజే అశ్విన్‌కుమార్, బి.అర్జునరావు, శివ, సీవో బాలు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల:** పమిడిముక్కల గ్రామపంచాయతీ వద్ద జరిగిన గ్రామసభలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా మాట్లాడారు. సభల్లో మండల అభివృద్ధి అధికారి విటల్ పాల్ , పిఓపిఆర్డి కె వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి గణేష్‌రెడ్డి, నవీన్‌కుమార్ పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు మండలం ఈడుపుగల్లులో సర్పంచ్ పందిపాటి ఇందిరా అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవినేని రాజా పాల్గొన్నారు.

పమిడిముక్కలలో...

27, 28 తేదీల్లో కెబిఎన్‌లో భారత అంతరిక్ష ప్రయాణంపై ప్రదర్శన

ప్రజాశక్తి, వన్‌టౌన్ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సాధించిన విజయాలను వివరించేందుకు ఈ నెల 27, 28 తేదీల్లో కాస్మోకయిజ్ పేరుతో ప్రదర్శనను నిర్వహించనున్నట్లు కాకరపర్తి భావనారాయణ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు చెప్పారు. ఈ సందర్భంగా ముద్రించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆ కళాశాల కమిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. పోస్టర్‌ను ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్స్ కమిటీ అధ్యక్షులు తొమ్మండ్రు శేషయ్య ఆవిష్కరించారు. అనంతరం తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ ఇస్రో ప్రయాణం, వాటివలన మానవాళికి కలిగిన ప్రయోజనాలను వివరిస్తూ ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. ఇస్రో నుంచి వచ్చే నిపుణులు, వివిధ మోడల్స్‌తో కూడిన ప్రత్యేక వాహనం తమ కళాశాలకు చేరుకుంటుందన్నారు. ఈ ప్రదర్శనను తిలకించేందుకు జిల్లా వ్యాపితంగా ఉన్న అన్ని విద్యాసంస్థల నుంచి విద్యార్థులను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. తొలిరోజు ప్రదర్శనను ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.రామ్మోహనరావు ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ కోశాధికారి ఎం.హరగోపాల్, హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ. కష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ, పీఎల్ రమేష్, ఫిజిక్స్ విభాగాధిపతి ఆర్. ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుళ్ళపల్లికి ఐసిఒ స్వర్ణ పతకం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఆప్థల్మాలజీ 2024 సంవత్సర ఐసిఒ జూల్స్ ఫ్రాన్సువా స్వర్ణ పతకం ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్‌విపిఇఐ) వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్ళపల్లి ఎన్.రావుకు లభించింది. ఈ పురస్కారంతో సత్కరించబడిన మొదటి భారతీయుడు, ప్రపంచవ్యాప్తంగా 11వ గ్రహీతగా ఆయన గుర్తింపు పొందారు. ఈ మేరకు కెనడా వాంకూవర్‌లో జరిగిన ప్రపంచ ఆప్థల్మాలజీ కాంగ్రెస్ 2024లో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఐసిఒ జూల్స్ ఫ్రాన్సువా స్వర్ణ పతకం ప్రతి నాలుగు సంవత్సరాలకొకసారి అత్యున్నత వైజ్ఞానిక నాణ్యతగల నేత్ర సంబంధిత కృషికి ఇవ్వబడుతుంది. స్వర్ణ పతకం బెల్జియంకు చెందిన విశేష నేత్ర వైద్యులు, ఉత్పాదక పరిశోధకులు అయిన డాక్టర్ జూల్స్ ఫ్రాన్సువా పేరున ఇవ్వబడుతున్నది. 2013 సంవత్సరంలో డాక్టర్ రావు ప్రపంచ నేత్ర సంరక్షణలో తన నేతృత్వానికి జిఒహెచ్ న్యూమన్ పురస్కారంతో గౌరవించబడ్డారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

జగ్గయ్యపేట : మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్ పర్సన్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎమ్. శోభా రాణి ఏ.పీ. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి వారి ఉత్తర్వులను అనుసరించి శుక్రవారం పట్టణంలోని జేఆర్సి కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి యం శోభారాణి ర్యాగింగ్, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ వివరణ, పిల్లలకు , లీగల్ సర్వీసెస్ ఏ విధంగా సహాయపడుతుంది, ఎలా సంప్రదించాలి వంటి వాటి గురించి క్లుప్తంగా వివరించారు. పిల్లల యొక్క అక్రమ రవాణా ఏ విధంగా జరుగుతుందనే విషయాన్ని లీగల్ సర్వీసెస్ ని ఎలా సంప్రదించాలి అనే అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ సుందర్రావు, ట్రెజరర్ సిహెచ్ ఆంజనేయులు, ఏ జి పి టి ఎల్ నరసింహారావు, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, స్కూల్ యాజమాన్యం, పాల్గొన్నారు.

సిఎంఎలో మోడరన్ అకాడమీకి జాతీయ స్థాయి ర్యాంకులు

కరుణాకర్ రెడ్డి (9)

శ్రీవల్లి (11)

సాయి హర్షిత (26)

వెంకట శ్రీకాంత్ (30)

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఎ ఇంటర్ , ఫైనల్ పరీక్షా ఫలితాలలో మోడరన్ అకాడమి విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు సంస్థ డైరెక్టర్ సుంకర నాగ పూర్ణిమ తెలిపారు. మొగల్‌రాజపురంలోని మోడరన్ అకాడమిలో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థుల అభినందన సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ జూన్ 2024లో నిర్వహించిన సిఎంఎ పరీక్షా ఫలితాలను శుక్రవారం ప్రకటించినట్లు తెలిపారు. గత 38 సంవత్సరాలుగా మోడరన్ అకాడమి ర్యాంకుల పరంపర కొనసాగిస్తుందని తెలిపారు. తమ విద్యార్థులు చిలుకూరి కరుణాకర్ రెడ్డి సిఎంఎ ఫైనల్‌లో ఆలిండియా 9వ ర్యాంకు, మద్ది శ్రీవల్లి ఆలిండియా 11వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. గుంటూరు చంద్రసాయి హర్షిత ఫైనలల్‌లో ఆలిండియా 26వ ర్యాంకు, మల్లెబోయిన వెంకట శ్రీకాంత్ 30వ ర్యాంకు సాధించారన్నారు. మరో విద్యార్థి చారుగుండ్ల లలిత 43వ ర్యాంకు, విజయేంద్ర శశాంక్ 50వ ర్యాంకు సాధించారని తెలిపారు. మోడరన్ అకాడమి అనుబంధ సంసథ్థ అయిన అన్నపూర్ణ మెమోరియల్ మోడరన్ డిగ్రీ కళాశాలలో బికాంతో పాటు సిఎంఎ కోర్సు పూర్తిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను, ర్యాంకులు రావడానికి కృషి చేసిన అధ్యాపకును సంస్థ యాజమాన్యం ఘనంగా సత్కరించి అభినందించారు.

సిఎంఎ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఎ ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు రెండు ఆలిండియా టాప్ ర్యాంకులతోపాటు, అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. సిఎంఎ ఇంటర్ విభాగంలో షేక్.ఇర్ఫాన్ 19వ ర్యాంకు, అన్నా ధీరజ్ 27వ ర్యాంకు సాధించారన్నారు. అలాగే డి.లక్ష్మీనరసింహ 800 మార్కులకుగాను 460 మార్కులు, ఎన్.స్తుతి హర్షిత 448, టి.రూపశ్రీ 439, టి.వరలక్ష్మి 436 వంటి టాప్ మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను అన్నా నందకిషోర్, డైరెక్టర్ శ్రీలక్ష్మీ, అధ్యాపకులు అభినందించారు.

ర్యాంకర్లతో అన్నా నందకిషోర్, శ్రీలక్ష్మి

విద్యార్థులు కొత్త ఆవిష్కరణలు సృష్టించాలి

సమగ్ర శిక్షా ఎఎస్‌పిడి డాక్టర్ కె.వి.శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజ్ఞాన ప్రయోగాల విషయంలో అన్ని దేశాల కంటే భారతదేశాన్ని ముందు ఉంచాలని సమగ్ర శిక్షా ఎఎస్‌పిడి డాక్టర్ కె.వి.శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ప్రాచీన కాలంలో ఖగోళశాస్త్రంపై ఆర్యభట్ట, భాస్కరాచార్య వంటి ఎందరో మహనీయులు ప్రయోగాలు చేశారని, ఆధునిక కాలంలో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం, విక్రం సారాభాయ్, కల్పనా చావ్లా వంటి వారిని ఆదర్శంగా తీసుకొని భావితర శాస్త్రవేత్తలగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రాచీన భారతదేశంలో వేదాల్లో, పురాణాల్లో సైన్స్ గురించి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ నగరశివారు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ ఖగోళ దినోత్సవం (నేషనల్ స్పేస్ డే) సందర్భంగా 'అంతరిక్షయానంలో భారతదేశ పురోగతి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె.వి.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో స్టెమ్, అటల్ టింకరింగ్ ల్యాబ్ ల ద్వారా సైన్స్ అభివద్ధికి కషి చేస్తున్నామని అన్నారు. అనంతరం బెల్ మాజీ జనరల్ మేనేజర్ డాక్టర్ డీకేఆర్కే వరప్రసాద్, ఆత్మీయ అతిథిగా హాజరైన కష్ణా జిల్లా డీఈవో తాహేరా సుల్తానా మాట్లాడుతూ.. జీవితంలో ప్రతి అంశం సైన్స్ తో ముడిపడి ఉందని అన్నారు. గొప్ప గొప్ప ఆవిష్కరణలు చేసే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కడియాల రవి, సమగ్ర శిక్ష డిప్యూటి డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, లెక్చరర్ డా. రావి అరుణ, గుడివాడ డీవైఈవో పద్మారాణి, డైట్ విశ్రాంత ప్రిన్సిపాల్ జివిఆర్ ఆంజనేయులు, దీక్షా సమన్వయకర్త డా. టి.ఇస్మాయిల్, డైట్ లెక్చర్ లలిత మోహన్, నెల్లూరు సైన్స్ సెంటర్ క్యూరేటర్ సుబ్రహ్మణ్యం, ఐఈ కో ఆర్డినేటర్ పి.వనజ, ఎంఈవోలు ధనలక్ష్మి, బి. సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో వాక్‌థాన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇండియన్ బ్యాంక్ 118వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని బిఆర్‌టిఎస్ రోడ్డులో వాకథాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈవాకథాన్ కార్యక్రమాన్ని బ్యాంకు విజయవాడ జోనల్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈవాకథాన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం బ్యాంకు జోనల్ మేనేజర్ ఎం.రాజేష్, డిప్యూటీ జోనల్ మేనేజర్ డి.రామారావు ప్రారంభించారు. బ్యాంకు సేవా కార్యక్రమాలను, బ్యాంకు పథకాలను గురించి ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని ఇందులో భాగంగానే పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

సిపిని కలిసిన నూతన ఎఎస్‌ఐలు

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ లో పోలీస్ సిబ్బందికి కల్పించిన పదోన్నతులలో భాగంగా ఎన్.టి.ఆర్.జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సర్వీసు ప్రాతిపదికన అర్హతను బట్టి ముగ్గురుకు హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా ఆరుగురు కానిస్టేబుల్‌ళ్లకు హెడ్ కానిస్టేబుల్లుగా ఉద్యోగోన్నతులు కల్పించి బదిలీ చేశారు. అసిస్టెంట్ సబ్ ఇనిస్పెక్టర్లలో...సి.హెచ్.డేవిడ్ రాజు, ఆర్.ఆర్ కోటే శ్వర రావు ,బి.డెబ్లు.దాసన్ ఉన్నారు. హెడ్ కానిస్టేబుల్స్‌లో బాలే రాజేంద్ర ప్రసాద్ బాలే, తదితరులున్నారు.

చంద్రయాన్ ప్రయోగంపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరువూరు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చంద్రయాన్ -3 ప్రయోగంపై శు క్రవారం అవగాహన కల్పించారు. జనవిజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి డి. సుదర్శన్ చంద్ర యాన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వి.బి.రాజేంద్రప్రసాద్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎం.రాం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎల్ట్స్ పరీక్ష

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐఎల్ట్స్ పరీక్షను కేంబ్రిడ్జి యూనివర్శిటీ సెంటర్ ద్వారా నిర్వహిస్తున్నారని, ఆంగ్లభాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఈపరీక్ష ఎంత గానో ఉపయోగపడుతుందని యూని వర్శిటీ సౌత్ ఏషియా హెడ్ టి.కె. అరుణాచలం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో పాటు వివిధ ప్రాంతాలలో భాషా సామర్థ్యానికి ఈపరీక్షను నిర్వహిస్తున్నారని ఆయా కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా విదేశీ విద్య, ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా చేసుకుని ఉన్నత చదువులు చదవాలనుకునే వారు ఐఎల్ట్స్ పరీక్షను రాయాలన్నారు.

ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఆరోగ్యకరమైన జీవితం ద్వారా ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టాలని తిరువూరు ఎంపీపీ గద్దల భారతి సూచించారు. మండలంలోని కోకిలంపాడు గ్రామ సచివాలయంలో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థల సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై మీకు తెలుసా అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధవి లక్ష్మి, ఏఎన్ఎం చిట్టెమ్మ, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హైస్కూల్ సందర్శన

ప్రజాశక్తి - విస్సన్నపేట : నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. అక్కడ మధ్యాహ్నం భోజనం పథకం భోజనాన్ని చేస్తూ విద్యార్థులను రోజు ఎలా ఉంటుందో అడుగుతూ మధ్యాహ్నం భోజనం పథకం ఏజెన్సీ పని విధానాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకొని విద్యార్థులతో ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడారు. అనంతరం పక్క గ్రామాల నుండి కాలినడకన వస్తున్న విద్యార్థులను కలిసిన ఎంఎల్ఎ వారికి సైకిళ్లను అందజేస్తానని తెలిపారు.

ఇరువురికి గాయాలు

జగ్గయ్యపేట: ఆటో బైక్ ను ఢీకొన్న ప్రమాదంలో ఇరువురికి గాయాలైన సంఘటన మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలో శుక్రవారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన రాయల కష్ణ, బరిగల మనోహర్ ఇరువురు బైక్ పై షేర్ మహమ్మద్ పేట గ్రామం నుండి అనుమంచిపల్లి వైపు వెళుచుండగా ఎదురుగా వస్తున్న ఆటో బైకును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న రాయల కష్ణ, మనోహర్ ఇరువురు గాయాల పాలయ్యారు. క్షేత్రగాతులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు నాసా సర్టిఫికెట్

జగ్గయ్యపేట: మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నాసా సర్టిఫికెట్స్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ వి కష్ణ అందజేశారు. గత సంవత్సరం ఆగష్టు 23 చంద్రయన్ 3 మిషన్ చంద్రుని ఉపగ్ర హంపై విక్రమ్ ల్యాండర్‌ను సాఫ్ట్ ల్యాండింగ్‌ని విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నాసా సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎం మురళీకష్ణ ఆర్ ఐ టి వినోద్ ప్రిన్సిపాల్ నాగుల్ మేరా నాసా ఇన్చార్జి ఎం కిరణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.